## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం


# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers


JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:303 | గురువారం జూన్ 04, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ..

### పెట్టుబడులపై చర్చ



- దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలేతో సీఎం రేవంత్ భేటీ.
- విద్య, నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడులపై చర్చలు.
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని దక్షిణాఫ్రికా బృందానికి ఆహ్వానం.
- "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2026"కు ఆహ్వానించిన సీఎం.
- పెద్ద సంఖ్యలో ప్రతినిధులు వస్తారని మషాటిలే హామీ.
- జర్మనీ తురింగియా రాష్ట్రంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.
- శాస్త్ర సాంకేతిక, స్టార్టప్, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో సహకారం.

హైదరాబాద్: భారత్‌లో పర్యటిస్తున్న దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలే నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి (=వఝుత్‌ష్ట్ర =వసఎఎ) భేటీ అయ్యారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం, పరిశ్రమలు, పెట్టుబడులు వంటి పలు రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించుకోవడంపై ఇరు పక్షాలు చర్చించాయి. తెలంగాణ, ముఖ్యంగా హైదరాబాద్ ప్రత్యేకతలను దక్షిణాఫ్రికా ప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అత్యాధునిక రంగాలకు అవసరమైన నైపుణ్య మానవ వనరులను తయారు చేసి ప్రపంచానికి అందించే కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందిందని సీఎం తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని దక్షిణాఫ్రికా బృందాన్ని కోరారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి మెడికల్ టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఈ రంగంలో దక్షిణాఫ్రికా కలిసి పనిచేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. ఈ ఏడాది డిసెంబర్‌లో నిర్వహించనున్న "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2026"లో పాల్గొనాలని దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలేతో పాటు అక్కడి పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలను సీఎం ఆహ్వానించారు.

2లో..



## కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం

- కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం.
- గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ ప్రమాణం చేయించారు.
- బెంగళూరులోని గ్లాస్‌హౌస్‌లో కార్యక్రమం జరిగింది.
- రాజ్యాంగ మినీబుక్‌ను చేతబట్టి ప్రమాణం చేశారు.
- జి. పరమేశ్వర ఉపముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు.
- మరో 12 మంది మంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు.
- ఖర్గే, రాహుల్ గాంధీ సహా పలువురు కాంగ్రెస్ నేతలు హాజరు.

2లో

## మేలో రికార్డు స్థాయిలో 1.21 కోట్ల శ్రీవారి లడ్డూల విక్రయం



2లో

## రష్యా పర్యటనలో ఏపీ మంత్రి లోకేశ్..



2లో

మాస్కో: రష్యా ప్రభుత్వ నియంత్రిత ప్రముఖ రిటైల్ బ్యాంకింగ్ సంస్థ స్బేర్‌బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ యెఫిమోవ్‌తో ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ మాస్కోలో భేటీ అయ్యారు. వెస్ట్రన్ ప్లాట్‌ఫామ్‌లకు సురక్షితమైన లోకలైజ్డ్ జనరేటివ్ ఏఐ ప్రత్యామ్నాయ వ్యవస్థను అందించిన తరహాలోనే భారతదేశంలో బ్యాంకింగ్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, రిటైల్ రంగాలకు స్బేర్ బ్యాంక్ గిగాచాట్ ఎల్‌ఎల్‌ఎంను విస్తరించాలని నారా లోకేశ్ కోరారు. జాతీయ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ నెట్‌వర్క్ భద్రతను పటిష్ఠం చేస్తూ, స్బేర్‌బ్యాంక్ అడ్వాన్స్‌డ్ వాయిస్ రికగ్నిషన్, బయోమెట్రిక్ యాంటీ-ఫ్రాడ్ నెట్‌వర్క్‌ను భారతదేశ బ్యాంకింగ్ మౌలిక సదుపాయాల్లో ఇంటిగ్రేట్ చేసేలా సాంకేతిక సహకారం అందించాలన్నారు. భారత్‌లో పెద్దఎత్తున మున్సిపల్ కార్యకలాపాలను ఆప్టిమైజ్ చేయడానికి కొనసాగుతున్న స్మార్ట్ సిటీ మిషన్‌లో భాగంగా స్బేర్‌బ్యాంక్ ప్రిడిక్టివ్ అనలిటిక్స్, స్మార్ట్ ట్రాన్సిట్ సర్వైలెన్స్, డిజిటల్ సేఫ్టీ సిస్టమ్‌లను విస్తరించాలన్నారు.

## సవరించిన భూముల మార్కెట్ విలువలు అమల్లోకి:



2లో

- రేపట్నుంచి అమల్లోకి సవరించిన భూముల మార్కెట్ విలువలు: పొంగులేటి
- మార్కెట్ పరిస్థితులు, క్షేత్రస్థాయి అధ్యయనం ఆధారంగా సవరణలు.
- 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో సమీక్ష నిర్వహణ.
- ఓఆర్‌ఆర్, ఆర్‌ఆర్‌ఆర్, అభివృద్ధి, డిమాండ్‌ను ప్రమాణాలుగా తీసుకున్నట్లు వెల్లడి.
- వ్యవసాయ భూములు, ప్లాట్లు, ఫ్లాట్లకు కొత్త కనీస రేట్ల ఖరారు.
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా సవరణలు చేపట్టినట్లు మంత్రి వ్యాఖ్య.

## తెలంగాణ భూమిపుత్రులే పోటీ చేస్తామంటే అభ్యంతరమేంటి?:



అమరావతి: పొట్టి శ్రీరాములు త్యాగం వల్లనే భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని.. అలాంటి మహానాయకులను కులచట్రాల్లో బిగించడం రాజకీయాల్లో అలవాటుగా మారిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అమరావతిలో పర్యటించిన ఆయన.. అక్కడి 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

"తెలంగాణలో ఇంకా తెలంగాణ భావోద్వేగం ఉంది. ఏపీలో అలాంటి భావోద్వేగం లేదు. ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన మహానుభావుడిని కులానికి పరిమితం చేశారు. వైకాపా అధికారంలోకి వచ్చాక కులదూషణ పెరిగింది. నిరుద్యోగం, అభివృద్ధి గురించి పట్టించుకోకుండా కులాల కుంపట్లు పెరిగాయి. ఈ వాతావరణాన్ని అడ్డుకునేందుకే సేనాగళం పేరుతో కమిటీ ఏర్పాటు చేశాం.

2లో..

## ఆ ఛాన్స్ లేక స్పోర్ట్స్ కోటాపై పడ్డారు:

### ఏపీ హోంమంత్రి అనిత

- డీఎస్సీపై జగన్ విషప్రచారం చేస్తున్నారని మంత్రి అనిత విమర్శ.
- తప్పుడు ప్రచారాలపై క్రిమినల్ కేసులు ఉంటాయని హెచ్చరిక.
- ప్రశ్నపత్రాల లీక్‌కు అవకాశం లేక స్పోర్ట్స్ కోటాపై ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్య.
- డీఎస్సీ నియామకాలు 2022 హారిజాంటల్ రిజర్వేషన్ ప్రకారమే జరిగాయని స్పష్టం.
- వైకాపా నేతలకు సమస్యే కావాలి, సమాధానం కాదని విమర్శ.
- బ్రిడ్జ్ స్పోర్ట్స్‌పై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపాటు.



అమరావతి: డీఎస్సీలో అక్రమాలు జరిగాయని ఏ ఆత్మ చెప్తే.. జగన్ 9 నెలల తర్వాత విషప్రచారం మొదలుపెట్టారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ప్రశ్నించారు. ప్రజలకు అర్థమయ్యేలా సమాధానాలు చెప్తామని, విష ప్రచారాలను కట్టడి చేస్తామని తెలిపారు. తప్పుడు ప్రచారాలు చేసే వారిపై క్రిమినల్ కేసులు ఉంటాయని వెల్లడించారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వారిలో అత్యధిక శాతం తెదేపా ప్రభుత్వంలో నియమితులైన వారేనని చెప్పారు. డీఎస్సీపై వైకాపా ఆరోపణల నేపథ్యంలో మంత్రి మీడియాతో మాట్లాడారు.

మిగతాది 2లో

## నేను చెప్పినవన్నీ తప్పు అని నిరూపిస్తే..

### రాజకీయాలు వదిలేస్తా: కేటీఆర్



మిగతాది 2లో

# సంపాదకీయం

## రాజకీయం సరే, ఆర్థికం మాటేమిటి?

'ఆడుతూ ఉన్నప్పుడే మీరు గెలుస్తారు. మీరు ఆడకపోతే గెలుపెలా వస్తుంది?' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల చిన్నపిల్లలతో మాట్లాడుతూ అన్నారు. 1987లో భారతీయ జనతా పార్టీలో చేరినప్పటి నుంచీ నరేంద్రమోదీ రాజకీయాల్లో ఆడుతూనే ఉన్నారు. వచ్చే ఏడాది ఈ రాజకీయ క్రీడలో నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకోనున్న మోదీకి ఇప్పటి వరకూ చెప్పుకోదగ్గ ఓటమి వాటిల్లలేదు. 1987లో బీజేపీ గుజరాత్ ప్రధాన కార్యదర్శిగా ఆయనకు అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ బాధ్యతలు అప్పజెప్పినప్పుడు తొలిసారి తన పార్టీకి ఆ నగర పాలనా సంస్థను కైవసం చేయడంలో సఫలమయ్యారు. అప్పటి నుంచీ ఆయన వెనక్కు తిరిగి చూడనే లేదు. కార్పొరేషన్ గెలుపుతో గుజరాత్‌లో ప్రారంభమయిన ఆయన విజయ ప్రస్థానం రాష్ట్రంలో బీజేపీని అధికారంలో తెచ్చి, తర్వాత స్వయంగా తానే ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి, 12 సంవత్సరాలు తిరుగులేని పాలన చేపట్టేంతవరకూ సాగింది. అంతటితో ఆగకుండా మోదీ 2014లో ఏకంగా దేశ ప్రధాని బాధ్యతలు చేపట్టారు. కేంద్రంలోనూ నిరాఘాటంగా గత 12 సంవత్సరాలుగా ఆ అత్యున్నత పదవిలో కొనసాగుతున్నారు. 1987లో మోదీ ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించేనాటికి కాంగ్రెస్ కేంద్రంలోనూ, 15 రాష్ట్రాల్లోనూ అధికారంలో ఉండేది. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో గెలుపుతో మోదీ సారథ్యంలో బీజేపీ, దాని మిత్రపక్షాలు 21 రాష్ట్రాల్లో అధికారం సాధించినట్లయింది. ఒక రకంగా మోదీ ఇప్పుడు రాజకీయ జీవితపు మహోన్నత దశలో ఉన్నారు. ఒకవైపు 12 సంవత్సరాల తన పాలన విజయోత్సవాలకు సన్నాహాలు చేస్తూనే మరోవైపు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ భారీ మార్పులకు ఆయన సిద్ధమవుతున్నారు. తన తదుపరి రాజకీయ క్రీడకు ఆయన రంగం సిద్ధం చేస్తున్నారు.

'గెలుపు క్రీడ మాత్రమే కాదు, అది పులిపై స్వారీ చేయడం లాంటిది' కూడా అని రాజనీతిజ్ఞులు అభివర్ణిస్తుంటారు. ఒక్కసారి దానిపై నుంచి దిగితే అదే మనను స్వాహా చేస్తుంది. 'ప్రజాస్వామ్యం అంటే ఎన్నికల్లో విజయం సాధించడం మాత్రమే కాదు' అని అంబేడ్కర్ ఎప్పుడో చెప్పారు. రాజకీయాల్లో మోదీ ప్రభుత్వానికి తిరుగు లేకపోయినా, భారత ఆర్థిక పరిస్థితి మాత్రం ఆందోళనకరంగా ఉన్నది. జీడీపీ పెరుగుదల క్రమంగా తగ్గుతోందని, సగటు ద్రవ్యోల్బణం రెట్టింపు అవుతోందని, అభివృద్ధి వేగం మందకొడిగా సాగుతోందని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. మే నెలలో ఆర్థిక మంత్రిత్వశాఖ రూపొందించిన నెలవారీ సమీక్ష అంతర్జాతీయ పరిణామాలు భారతదేశ ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని స్పష్టం చేసింది. రూపాయి విలువ రోజురోజుకూ పడిపోతోంది. క్రూడాయిల్ దిగుమతి బిల్లులు పెరుగుతున్నాయి. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత మే 15 నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగుసార్లు పెరిగాయి. వరుసగా రెండో వారం భారత విదేశీమారక ద్రవ్య నిల్వలు పడిపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. దేశంలో ప్రైవేట్ పెట్టుబడులు కూడా తగ్గిపోతున్నాయని మాజీ ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రహ్మణ్యం వంటి ఆర్థికవేత్తలు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు. జపాన్‌ను అధిగమించి నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించిందని మే 2025లో నీతీ ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం ప్రకటించారు. కానీ అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ తాజాగా విడుదల చేసిన వరల్డ్ ఎకనమిక్ అవుట్ లుక్ ప్రకారం భారతదేశం ఆరవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు పడిపోయింది. ఈ విషయం ఎలా ఉన్నప్పటికీ గణాంక వివరాలతో సంబంధం లేకుండా దేశంలో తలసరి ఆదాయం అతి తక్కువస్థాయిలో ఉన్నదని అందరికీ తెలుసు. 1991 నుంచి చైనాలో తలసరి ఆదాయం 38సార్లు పెరిగితే.. మన దేశంలో కేవలం 8సార్లే పెరిగిందని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. ప్రధాని మోదీ స్వయంగా పొదుపు చర్యలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడమే పరిస్థితి తీవ్రతను తెలుపుతోంది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు స్వల్పకాలిక చర్యలు తీసుకుంటోంది కానీ, దీర్ఘకాలిక చర్యలు చేపట్టడం లేదని ఆర్థికవేత్తలు అంటున్నారు. దీర్ఘకాలిక చర్యలు అంటే ఏమిటి? సంస్కరణలను మరింత వేగవంతం చేయడమా? విదేశీ పెట్టుబడులు మరింత స్వేచ్ఛగా ప్రవేశించేందుకు వీలు కల్పించడమా అన్న చర్చలు జరుగుతున్నాయి. మోదీ ఈ దిశగా ఏ చర్యలు తీసుకుంటున్నారో ఎవరికీ స్పష్టత లేదు. దేశ ఆర్థిక పరిస్థితిపై నీతీ ఆయోగ్ వంటి సంస్థలు కూడా పారదర్శకంగా నివేదికలు ప్రకటించడం లేదు. ఇలాంటి సంస్థలు అభివృద్ధిని గోరంతలు కొండంతలు చేసేందుకే తహతహలాడుతుంటాయి. ప్రభుత్వానికి వాస్తవ పరిస్థితిని చెప్పేందుకు అవి ప్రయత్నించడం మానేసి చాలా కాలమైంది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా మంత్రుల తలలు మారిస్తే మాత్రం పరిస్థితి మెరుగవుతుందా?

రెండవది, ఎన్నికల్లో విజయం సాధించలేకపోతోన్న ప్రతిపక్షాలు.. వ్యవస్థలు నిర్వీర్యమవుతున్నాయన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కల్పించడంలో విజయవంతమయినట్లే కనిపిస్తున్నాయి. ఎన్నికల కమిషన్, సీబీఐ, ఈడీ, ఐటీ, సీవీసీ, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వంటి సంస్థల పనితీరుపై మాత్రమే కాదు, సుప్రీంకోర్టు ఇస్తున్న తీర్పులపై కూడా అనుమానం కలిగించేందుకు ఆస్కారం కలిగిస్తున్నాయి. విచిత్రమేమంటే ఎన్నికలు సవ్యంగా జరిగినా ఎన్నికల కమిషన్ విశ్వసనీయత ప్రశ్నార్థకమవుతోంది. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ఎడాపెడా ప్రయోగించడం వల్ల అవి నిజంగా పనిచేసినా వాటిపై నమ్మకం కలగడం లేదు. సుప్రీంకోర్టుకూ, ప్రభుత్వానికీ మధ్య ఉండాల్సిన హద్దులు చెరిగిపోతున్నాయా అన్న అనుమానం కలిగే విధంగా న్యాయమూర్తులు వ్యవహరిస్తున్నారు. చివరకు విద్యార్థులకు పరీక్షలు కూడా సరిగా నిర్వహించలేని దుస్థితి ఈ దేశంలో నెలకొన్నదని నీట్ ప్రశ్నపత్రాలు మరోసారి లీక్ కావడంతో తేలింది. ఈ పరిస్థితులపై కాక్రోచ్ జనతా పార్టీ పేరిట సోషల్ మీడియాలో ఇచ్చిన పిలుపునకు ఈ దేశ యువత కనీవినీ ఎరుగని రీతిలో ప్రతిస్పందించిన తీరు ఎక్కడో నిప్పు రగులుతోందన్న భావనను కలిగిస్తోంది.

## నేను చెప్పినవన్నీ తప్పు అని నిరూపిస్తే..

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వమే తెలంగాణ ఇచ్చినప్పటికీ.. ఇవ్వక తప్పని పరిస్థితి సృష్టించింది కేసీఆర్‌యేనని వెల్లడించారు.

"2014లో తెలంగాణలో సాగుభూమి విస్తీర్ణం 1.50 కోట్ల ఎకరాలు మాత్రమే. 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి సాగు భూమి విస్తీర్ణం 2.29 కోట్ల ఎకరాలకు చేరింది. దశాబ్ద కాలంలో సుసంపన్నమైన తెలంగాణను ఆవిష్కరించాం. రాష్ట్రాన్ని పరిపాలించే నాయకత్వ పటిమ మీకుందా? అని ఆనాడు కొందరు అన్నారు. మాకు కూడా కేసీఆర్‌లాంటి పాలకుడు కావాలని అనుకునేలా పదేళ్ల పాలన సాగింది. దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగింది. వ్యవసాయానికి ఉచితంగా 24 గంటలు కరెంట్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఎన్నికల అజెండాలో లేకున్నా రైతుకు పెట్టుబడి సాయం చేసే రైతు బంధు తీసుకొచ్చాం. తలసరి ఆదాయంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపాం. నేను చెప్పినవన్నీ తప్పు అని నిరూపిస్తే.. శాశ్వతంగా రాజకీయాలను వదిలేస్తా.

నాలుగు కోట్ల ప్రజలు మా కుటుంబమే అని భావించి పాలించాం. ఇప్పుడు తెలంగాణ వ్యతిరేకులు పదవిలో కూర్చోవడమే బాధాకరంగా ఉంది. తెలంగాణ ఉద్యమకారులపైకి తుపాకీ పట్టిన వ్యక్తి పదవిలో ఉండటం బాధగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది" అని కేటీఆర్ విమర్శించారు.

### పవన్ నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదు

జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను తెలంగాణలో ప్రజలే అడ్డుకున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఏర్పడితే అన్నం తినని వ్యక్తి.. రాష్ట్ర అవతరణ రోజు సభ ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. తెలంగాణలో జనసేన కొత్తగా పోటీ చేసేదేముందన్నారు. "ప్రాంతీయవాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరమని పవన్ అన్నారు. పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించారు. దాన్ని తప్పు పడతారా?" అని ప్రశ్నించారు. జాతీయవాదం గురించి పవన్ వద్ద పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు.

## సవరించిన భూముల మార్కెట్ విలువలు అమల్లోకి:

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో సవరించిన భూముల మార్కెట్ విలువలు రేపటి నుంచి అమల్లోకి వస్తాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భూముల విలువల సవరణ శాస్త్రీయంగా, హేతుబద్ధంగా చేపట్టామన్నారు. క్షేత్రస్థాయి అధ్యయనం, మార్కెట్ పరిస్థితుల మేరకు కొత్త విలువలు ఉన్నాయన్నారు. నిపుణుల సూచనలు, అధికారుల సలహాలతో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ప్రాంతాలవారీగా మార్కెట్ ధరలు, రిజిస్ట్రేషన్లు పరిశీలించామన్నారు.

"భూలావాదేవీల్లో సమస్య పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా పునఃపరిశీలన చేశాం. 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో మార్కెట్ విలువలపై సమీక్ష జరిపాం. గ్రామీణ, పట్టణ మార్కెట్ విలువల సవరణ కమిటీలు అధ్యయనం చేశాయి. అభివృద్ధి, భూముల డిమాండ్, మార్కెట్ పరిస్థితులు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్, కొత్త రోడ్లు, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణను ప్రమాణాలుగా తీసుకున్నాం. ఫ్లాట్ల విషయంలో అసమానతలు తొలగిస్తూ కొన్ని చోట్ల అన్ని అంతస్తులకు ఒకే ధర ఉంటుంది. ఇప్పటికే అధిక ధర ఉన్నచోట పెంపు ప్రతిపాదనలు లేవు. హెచ్ఎండీఏ, క్యూర్, ఇతర ప్రాంతాలకు ప్రాథమిక మార్కెట్ రేట్లు నిర్ణయించాం. వ్యవసాయ భూములు, ప్లాట్లు, ఫ్లాట్లకు కొత్త కనీస రేట్లు ఖరారు చేశాం. 2021 తర్వాత నిర్మాణ వ్యయాలు సవరించడంతో కొత్త ధరల అవసరం ఏర్పడింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకతతో సవరణలు చేపట్టాం"అని మంత్రి తెలిపారు.

## కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం

మొదటిపేజీ తరువాయి

కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ ఆయనతో ప్రమాణం చేయించారు. బుధవారం లోక్‌భవన్‌లోని గ్లాస్‌హౌస్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనాయకుడు రాహుల్ గాంధీ, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణ, కేరళ, హిమాచల్ ప్రదేశ్ సీఎంలు రేవంత్ రెడ్డి, వీడీ సతీశన్, సుఖ్విందర్ సింగ్ సుఖు, ఇతర ఏఐసీసీ నేతలు హాజరయ్యారు. రాజ్యాంగం మినీబుక్‌ను చేతబట్టి డీకే ప్రమాణస్వీకారం చేశారు. అంతకుముందు వేదికపై నుంచి ప్రజలకు సాష్టాంగ నమస్కారం చేశారు. తన సీనియర్ అయిన సిద్ధరామయ్యను వేదికపైనే డీకే సత్కరించారు.

జి. పరమేశ్వర ఉపముఖ్యమంత్రిగా, మరో 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. మాజీ సీఎం సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనయుడు ప్రియాంక్ ఖర్గేకు మంత్రివర్గంలో చోటుదక్కింది. కేహెచ్ మునియప్ప, కె.జె.జార్జ్, ఎంబీ పాటిల్, రామలింగారెడ్డి, సతీశ్ జర్కిహోళి, కృష్ణబైరె గౌడ, యు.టి.ఖాదిర్, ఈశ్వర్ ఖండ్రే, బైరతి సురేశ్, శరణ్ ప్రకాశ్ పాటిల్‌కు మంత్రి పదవులు దక్కాయి.

## మేలో రికార్డు స్థాయిలో 1.21 కోట్ల శ్రీవారి లడ్డూల విక్రయం

మొదటిపేజీ తరువాయి



తిరుమల: ఈ ఏడాది మే నెలలో శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. మొత్తం 1.21 కోట్ల లడ్డూలను విక్రయించినట్లు తితిదే వెల్లడించింది. 2024 మే నెలలో 1.01 కోట్లు, 2025 మే నెలలో 1.10 కోట్ల లడ్డూలను విక్రయించగా.. ఈసారి సంఖ్య మరింత పెరిగింది. రోజుకు సగటున 4.08 లక్షల లడ్డూలను తయారు చేసింది. లడ్డూల తయారీకి తితిదే రోజువారీగా 68 టన్నుల ముడి పదార్థాలను వినియోగిస్తోంది. ఇటీవలి కాలంలో శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచి మరింత మెరుగుపడటంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత, సంప్రదాయం, భక్తి భావనల సమ్మేళనంగా నిలిచే శ్రీవారి లడ్డూ ప్రసాదం తిరుమల మహాత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెబుతోంది.

## దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ..

మొదటిపేజీ తరువాయి

సీఎం ఆహ్వానంపై మషాటిలే స్పందిస్తూ.. పెద్ద సంఖ్యలో తమ ప్రతినిధులు పాల్గొంటారని, ఈ సదస్సు ద్వారా ఇరు దేశాల మధ్య వ్యాపార, పారిశ్రామిక సంబంధాలు మరింత బలపడతాయని అభిప్రాయపడ్డారు.

అనంతరం జర్మనీలోని తురింగియా రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో వేగంగా విస్తరిస్తున్న శాస్త్ర సాంకేతిక, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, జీవ వైజ్ఞానిక రంగాల్లో పరస్పర సహకారాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో తురింగియా ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

## ఎంత సంపద ఉన్నా.. ఆరోగ్యం లేకపోతే లాభం ఉండదు: చంద్రబాబు

తక్కెళ్లపాడు: ప్రజల్లో నమ్మకం, విశ్వసనీయత ఉంటేనే ఏ వ్యవస్థ అయినా మనుగడ సాగిస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా తక్కెళ్లపాడులో లలిత పీవీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. లలిత ఆసుపత్రి.. ల్యాండ్ మార్క్ ఇన్‌స్టిట్యూట్‌గా తయారు కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

"ఎంత సంపద ఉన్నా ఆరోగ్యం లేకపోతే లాభం ఉండదు. సంపూర్ణ ఆరోగ్యం ఉన్నవారే నిజమైన ధనవంతులు. వేల కోట్లు, పదవులు ఉన్నా.. ఆరోగ్యం లేకపోతే ఉపయోగం లేదు. లలిత ఆసుపత్రి 600 పడకల సామర్థ్యంతో 900 మంది సిబ్బందితో ప్రారంభమైంది. 32 విభాగాలకు వైద్య సేవలు అందించే ఏకైక కేంద్రమిది.

సంజీవని పేరుతో డిజిటల్ హెల్త్ రికార్డు ప్రాజెక్టును తీసుకొస్తున్నాం. పేదవాళ్ల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. మంచి అలవాట్లతో అనారోగ్యం మన దరి చేరదు. యోగా, ధ్యానం వంటి వాటికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. మనం తినే ఆహారమే.. మన ఆరోగ్యాన్ని రక్షిస్తుంది" అని చంద్రబాబు తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో ఎవరైనా.. ఎక్కడైనా సభలు నిర్వహించుకోవచ్చు:

**వైకాపా గుర్తింపును ప్రజలే రద్దు చేస్తారని వ్యాఖ్య.**

అమరావతి: హైదరాబాద్‌లో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. తెలంగాణలో పవన్ కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా, ఎక్కడైనా సభలు నిర్వహించుకోవచ్చన్నారు. తానూ తమిళనాడుకి వెళ్లి ప్రచారం చేశానని చెప్పారు. "రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్ల సమయం గడిచిపోయింది. ప్రజలకు ఎవరు మంచి చేశారనేది అందరికీ తెలుసు. ప్రజలకు మంచి చేయడంలో నాయకులు పోటీ పడాలి గానీ, ప్రజల మధ్య విభేదాలు తెచ్చేందుకు పోటీపడకూడదు. అభివృద్ధిని లాజికల్‌గా తీసుకెళ్లాలి. అనవసరంగా వివాదాలు సృష్టించడం ఎవరికీ మంచిది కాదు"అని హితవు పలికారు.

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఆరోపణలపై సీఎం స్పందిస్తూ.. డీఎస్సీపై విషప్రచారంతో యువతలో గందరగోళం సృష్టించేందుకు వైకాపా ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. బ్రిడ్జ్ స్పోర్ట్స్‌పై అవగాహన లేకుండా గొడ్డలిపార్టీ నేతలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నోరు, పేపర్, పేటీఎం బ్యాచ్ ఉన్నాయని.. నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రజలు వైకాపా గుర్తింపును రద్దు చేసే రోజు దగ్గర్లోనే ఉందన్నారు.

## ఈసారి కృష్ణానది వెస్ట్ బైపాస్ రోడ్డుపై యోగా కార్యక్రమం: ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి: ఆరోగ్యాంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించాలంటే యోగాంధ్ర చాలా ముఖ్యమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో యోగా కార్యక్రమంపై ఆయన మీడియాతో మాట్లాడారు. జీవన విధానంలో యోగాను భాగం చేసేందుకు యోగాంధ్రను ఏటా జరపాలని నిర్ణయించామని సీఎం తెలిపారు. ఈ ఏడాది యోగా దినోత్సవానికి 'యోగా ఫర్ హెల్తీ ఏజ్' థీమ్‌ను పాటిస్తున్నట్లు చెప్పారు. వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సంజీవని పథకంలో యోగాను అనుసంధానం చేస్తామని తెలిపారు.

"ఈ నెల 7 నుంచి 20 వరకు 14 రోజులపాటు యోగా కార్యక్రమాలను నిర్వహించాలి. ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థలు, కార్యాలయాలు అందరూ భాగస్వామ్యం కావాలి. ప్రతి జిల్లా, మండల కేంద్రం ఇలా ఎన్ని చోట్ల వీలైతే అన్ని చోట్ల యోగా కార్యక్రమాలు నిర్వహించాలి. యోగాంధ్ర 2026లో కనీసం కోటి మంది పాల్గొనేలా లక్ష్యం పెట్టుకోవాలి. 10 లక్షల మంది సర్టిఫైడ్ యోగా సాధకులను తయారు చేయాలి. గతేడాది యోగా కార్యక్రమాలతో అనేక రికార్డులు సాధించాం. ప్రపంచమంతా ఏపీ వైపు చూసేలా చేయగలిగాం. నిరుడు విశాఖ బీచ్ పక్కన రోడ్డుపై యోగా చేశాం. ఈసారి కృష్ణా నది వెస్ట్ బైపాస్ రోడ్డుపై యోగా చేస్తాం. అమరావతి అందాన్ని ప్రపంచానికి చూపించే అవకాశం కూడా ఉంటుంది" అని చంద్రబాబు అన్నారు.

21 వ్యాధులకు సంబంధించి యోగాసనాల వీడియోలను ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు రూపొందించారని చంద్రబాబు తెలిపారు. సోషల్ మీడియాలో ఈ వీడియోలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. 8142404888 కాల్ సెంటర్‌ను సంప్రదించి సమగ్ర సమాచారం తెలుసుకోవచ్చని చెప్పారు.

ప్రపంచస్థాయి సాఫ్ట్‌వేర్, ఏఐ ఇంజినీర్లకు వేగంగా శిక్షణ ఇవ్వడానికి, స్బేర్ బ్యాంక్ గేమిఫైడ్, పీర్-టు-పీర్ "స్కూల్ 21" కోడింగ్ అకాడమీలను భారతదేశంలోని ప్రధాన విద్యా కేంద్రాలలో ఏర్పాటు చేయాలని కోరారు. వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో ఫార్మా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిదారుల సౌలభ్యం కోసం దూరప్రాంతాలకు రూపాయి-రూబుల్ వాణిజ్య అనుమతులు, వ్యవస్థీకృత రుణాలు అందించాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. తమ బ్యాంక్ భారత్‌లోని న్యూదిల్లీ కార్యాలయం ద్వారా ద్వైపాక్షిక కమర్షియల్ ఫైనాన్స్, కార్పొరేట్ బ్యాంకింగ్ కార్యకలాపాలు, భారత్-రష్యా క్లయింట్ డెలివరీ సేవలను అందిస్తున్నట్లు స్బేర్‌బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ యెఫిమోవ్ చెప్పారు. మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రతిపాదనలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## ఆ ఛాన్స్ లేక స్పోర్ట్స్ కోటాపై పడ్డారు:

మొదటిపేజీ తరువాయి



"డీఎస్సీ పోస్టింగ్ అనేది ఎన్నో కుటుంబాలకు ఎమోషనల్ బాండింగ్. ఏ కోర్టు కేసూ అడ్డంకి రాకుండా అన్ని సమస్యలు పరిష్కరించి గౌరవప్రదంగా ప్రతి ఒక్కరికీ నియామక పత్రాలు అందజేశాం. ప్రశ్నపత్రాల లీక్‌కు అవకాశం లేకపోవటంతో స్పోర్ట్స్ కోటాపై పడ్డారు. గొడ్డలి పార్టీ నేతలు ఏది పడితే అది మాట్లాడుతున్నారు. ఆ పార్టీ నేతలకు సమస్యనే కావాలి.. సమాధానం కాదు. వైకాపా అధికారంలో ఉండగా 2022లో తెచ్చిన హారిజాంటల్ రిజర్వేషన్ ఆధారంగానే డీఎస్సీ నియామకాలు జరిగాయి. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల ముందు పెట్టిన మహామహులు బ్రిడ్జ్ స్పోర్ట్స్‌పై అవగాహన లేమితో మాట్లాడుతున్నారు. బ్రిడ్జ్ స్పోర్ట్స్ అంటే గొడ్డలి పార్టీ నేతలు నిర్వహించిన జూద శిబిరాలు కాదు"అని మంత్రి అనిత మండిపడ్డారు.

## తెలంగాణ భూమిపుత్రులే పోటీ చేస్తామంటే అభ్యంతరమేంటి?:

మొదటిపేజీ తరువాయి

ఇందులో అన్ని వర్గాల నాయకులు ఉంటారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడి కులం వెనుక దాక్కొనే సంస్కృతి వద్దు. తెలంగాణలో పార్టీ ఆఫీసు తీసేసినా నాయకులు, జనసైనికులు అలాగే ఉన్నారు. నిన్న జరిగిన పరిణామాలతోనే తెలంగాణలో పోటీపై ప్రకటన చేయాల్సి వచ్చింది. దేశ సమగ్రతకు భంగం కలిగించే దేన్నయినా గట్టిగా అడ్డుకుంటా. తెలంగాణ, గద్దర్ కుటుంబ సభ్యులపై నాకు గౌరవం ఉంది. తెలంగాణ కోసం పనిచేస్తాం.

తెలంగాణ భూమిపుత్రుల జాగీరు. దాన్ని ఎవరూ కాదనరు. కానీ, అందులోకి రానివ్వమని చెప్పడంపైనే అభ్యంతరం వ్యక్తం చేశా. గద్దర్ వంటి వారు ఎప్పుడూ ఇలా ఎవరినీ రావొద్దని మాట్లాడలేదు. కేటీఆర్ నాకు సోదరుడితో సమానం. ఆయన ఏం మాట్లాడారో నేను వినలేదు. ఆంధ్రా నాయకులు ఎవరూ వెళ్లి తెలంగాణలో పోటీ చేయట్లేదు. తెలంగాణ భూమి పుత్రులే పోటీ చేస్తామంటే అభ్యంతరమేంటి? ఈ వ్యవహారం చిలికి చిలికి గాలివానలా మారింది. కుట్ర ఉందని నేను చెప్పలేను. విద్వేషాలకు ముగింపు పలకాలనేదే నా ఆలోచన" అని పవన్ అన్నారు.

## వరంగల్ జోన్ నూతన ఉప కమిషనర్‌గా డి. కృష్ణ ప్రసాద్ బాధ్యతల స్వీకారం



**ఎల్కతుర్తి మే 3(జనసముద్రం)**

వరంగల్ ధార్మిక భవన్‌లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జోన్ ఉప కమిషనర్ కార్యాలయంలో నూతనంగా నియమితులైన డి. కృష్ణ ప్రసాద్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు ఆదేశాల మేరకు ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్ రాముల సునీత నుండి ఆయన చార్జ్ తీసుకున్నారు.ఈ సందర్భంగా డి. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వరంగల్ జోన్ పరిధిలోని 19 జిల్లాల దేవాలయాల పర్యవేక్షణ, అర్చక ఉద్యోగుల సమస్యలు, కార్యాలయ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తనకు ఈ బాధ్యతలు అప్పగించిందని తెలిపారు. ఆలయాల్లో అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని హెచ్చరించారు. దేవాలయాలు పరిశుభ్రంగా ఉండేలా, భక్తుల మనోభావాలకు అనుగుణంగా అధికారులు, ఉద్యోగులు పని చేయాలని సూచించారు.దేవాలయ భూముల అంశాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, ఆలయ భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ మంత్రి ఆదేశాల మేరకు అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, సిబ్బంది ఆలయ ఆభరణాలు, భూముల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ, భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు బండారు శేషగిరిరావు, టక్కర్ సత్యం, ఎల్లంబట్ల రమేష్, తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనుగుల రత్నాకర్, అనిల్ కుమార్, లంకా శివకుమార్, భద్రకాళి సూపరింటెండెంట్ విజయ్ కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్లు రాజ్ కుమార్, గౌరీ శంకర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు వెంకటయ్య, నాగేశ్వరరావు, ప్రసాద్, పరిశీలకులు ఎన్. కవిత సంజీవరెడ్డి, డి. అనిల్ కుమార్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీరుస్తాం మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 4**

కూకట్పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలో ఎల్లమ్మ చెరువు మహంకాళి నగర్ పెట్రోల్ బంక్ వద్ద మ్యాన్ హోల్స్ నుండి వరద నీరు పొంగి రోడ్డు మీద ప్రవహించడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం రాత్రి మరియు బుధవారం రోజు కూడా జల మండలి ఉన్నతధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ నీటి పారుదల మరియు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో డ్రైనేజీ పైప్ లైన్ ధ్వంసమై సమస్య మొదలైందని, గత వారం రోజుల నుండి ప్రజల ఇబ్బందులను గుర్తించి పలుమార్లు సందర్శించి, నివారణ చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. సమస్యను పరిష్కరించడానికి శేరిలింగంపల్లి శాసన సభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ తో మరియు అధికారులతో మాట్లాడి మరమ్మత్తు పనులు చేస్తున్నామని తెలియచేసారు. ఈరోజు కూడా అధికారులతో కలిసి అక్కడే ఉండి ఎల్లమ్మ చెరువు వద్ద నీటి పారుదల పైప్ లైన్ నిర్మాణ పనులలో భాగంగా గతంలో తవ్విన గుంతలో జమైన నీటిని మోటార్ సహాయంతో తొలగించి సమస్యను పరిష్కరించామని తెలియచేసారు. వాటర్ పైప్ లైన్ నిర్మాణ పనులు మరియు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్మయంతో కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు ఇబ్బందులు ఎదురవ్వకుండా చూడాలని అన్నారు. ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామారం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున కొన్ని ఇబ్బందులు కూడా ఎదురవ్వుతున్నాయని వాటిని ప్రజలు అర్థం చేసుకుని నిర్మాణ పనులు పూర్తయ్యేవరకు ఓపికతో ఉండాలని, రోడ్డు విస్తరణ జరిగితే మన ఎల్లమ్మబండ ప్రధాన రహదారి ట్రాఫిక్ కష్టాలు తొలగి ప్రయాణం సాఫిగా సాగుతుందని వివరించారు.

కార్యక్రమంలో జల మండలి సైబరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, డైరెక్టర్ నారాయణ, కూకట్పల్లి జోన్ జీఎం హరి శంకర్, డిజిఎం శ్రీనివాస్ రాజు. నాయకులు పాండు గౌడ్, పోశెట్టి గౌడ్, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, మరెళ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, గుడ్ల శ్రీనివాస్, అంజయ్య యాదవ్, ఖలీమ్, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా “అమ్మ పేరుతో మొక్కలు నాటుదాం”

**దైద వెంకన్న పిలుపు**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 3**

మహబూబాబాద్ జిల్లా లో

ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5) సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ అమ్మ పేరుతో కనీసం ఒక మొక్క నాటాలని హరిత మిత్ర అవార్డు గ్రహీత, తెలంగాణ రాష్ట్ర వాల్టా అథారిటీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దైద వెంకన్న పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతరించిపోతున్న జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవడంతో పాటు రాబోయే భావి తరాలకు పచ్చని, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడం మనందరి బాధ్యత అని అన్నారు. తాను గత 17 సంవత్సరాలుగా 17 లక్షలకు పైగా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నానని తెలిపారు. అలాగే “అమ్మ పేరుతో మొక్కలు నాటుదాం” అనే లక్ష్యంతో ఇప్పటివరకు 20 వేలకుపైగా మొక్కలను నాటినట్లు పేర్కొన్నారు.

ఈ స్ఫూర్తితో ఈ ఏడాది జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈసారి ఒకే రోజు అత్యధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామని, పర్యావరణ ప్రేమికులు స్వచ్ఛంద సంస్థలు. యువత. విద్యార్థులు ఈ మహత్తర కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని కోరారు.

స్థలం ఎక్కువగా ఉన్నవారు నేరేడు, కానుగ, రేలా, వేప వంటి వృక్షాలను నాటాలని, తక్కువ స్థలం ఉన్నవారు పూల, పండ్ల మొక్కలను నాటాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని వెంకన్న అన్నారు. మొక్కలు, హుండీలు లేదా ఇతర అవసరమైన సామగ్రి రూపంలో సహాయం చేయాలనుకునే వారు అందించవచ్చని తెలిపారు. నగదు సహాయం అవసరం లేదని, మొక్కలు లేదా హుండీలు అందిస్తే వాటిని దాతల తల్లి పేరుతో నాటుతామని చెప్పారు.

ఈ కార్యక్రమనికి ఇల్లందుకు చెందిన ప్రకృతి ప్రేమికుడు దాట్ల వెంకటేశ్వర్లు 60 మొక్కలు ఇచ్చారని అనంతరం నన్ను శాలువాతో సత్కరించారాని తెలిపారు.

ఒక మొక్క నాటితే ఒక ప్రాణాన్ని కాపాడినట్టే...

అమ్మ పేరుతో మొక్క నాటితే ప్రకృతికి చేసిన గొప్ప నివాళి అని తెలిపారు.

సమయం లేని వారు ఫోన్‌పే ద్వారా సహాయం అందించవచ్చని, మరిన్ని వివరాల కోసం 8106072005 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# రామునిగుండ్ల తండలో కంటి శిబిరం ప్రారంభించిన సర్పంచ్ గోపీ నాయక్



**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్ మండల పరిధిలోని రామునిగుండ్ల తండ గ్రామపంచాయతీలో సర్పంచ్ బానోతు గోపీ నాయక్ ఆధ్వర్యంలో కంటి శిబిరం నిర్వహించారు.గ్రామ ప్రజలకు మెరుగైన కంటి ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ కంటి శిబిరాన్ని ఆనంద్ ఐ ఇన్‌స్టిట్యూట్,హబ్సిగూడ వైద్య బృందం నిర్వహించింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక,ఆప్టోమెట్రిస్టులు శిరీష,నవ్య,ఉమ,నాగరాజు,క్యాంప్ కో–ఆర్డినేటర్ యు.పూర్ణచందర్ పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా మొత్తం 86 మంది గ్రామస్తులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి వైద్యుల సూచనలు అందజేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేయడంలో ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని సర్పంచ్ గోపీ నాయక్ తెలిపారు.అలాగే గ్రామ ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి,ఇటువంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు శ్రావణి శ్రీనివాస్,గ్రామ పంచాయతీ కార్యదర్శి టి.విద్య,వార్డు సభ్యులు బానోతు రావి,భూక్యా సుధాకర్,బానోతు పచ్య,దారావత్ రాజు,జరుపుల లింగం,బానోతు జగ్గు,బానోతు తులసిరాం తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకోవడంతో శిబిరం

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో మౌలిక వసతులు కల్పించాలి





**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

భువనగిరి పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు అందరూ కలిసి డబుల్ బెడ్ రూమ్ల వద్ద సమావేశం ఏర్పాటు చేసుకొని 2023 ఆగస్టులో తమకు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పట్టాలు ఇవ్వడం జరిగింది.కానీ 2,3 నెలల కాల వ్యవధిలోనే ప్రభుత్వం మారడంతో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయడంతో లబ్ధిదారులు అందరూ కలిసి గతంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద మరియు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించడం జరిగింది.ఆ క్రమంలో భువనగిరి ప్రస్తుత ఎమ్మెల్యే తక్షణమే పనులు చేయించి లబ్ధిదారులకు ఇస్తానని 2.5 కోట్ల రూపాయలతో మౌలిక వసతులు కల్పిస్తానని మాట ఇచ్చి సంవత్సరం కాలం కావొస్తుంది.కానీ పనులు ఇంతవరకు పూర్తి కాలేదు.గత నెలలో అధికారులు జూన్ 2వ తేదీన లబ్ధిదారుల అందరి చేత గృహప్రవేశాలు చేయిస్తామని మాట ఇవ్వడం జరిగింది.కానీ పనులు ఇప్పటివరకు పూర్తి కాకపోవడం చేత లబ్ధిదారులందరూ గృహప్రవేశం చేస్తామని నిర్ణయించుకోవడం జరిగింది.దానికి గాను బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులందరికీ మేము మద్దతుగా ఉంటాం మీరు ఏ నిర్ణయం తీసుకున్న ఎల్లవేళలా తోడుంటామని మాట ఇవ్వడం జరిగింది.ఈ క్రమంలో భువనగిరి ఆర్డిఓ విచ్చేసి లబ్ధిదారులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో మాట్లాడి గతంలో ఇచ్చిన మాట ప్రకారం పనులు పూర్తికాలేదు.కానీ ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వండి.కలెక్టర్ తో మాట్లాడి గురువారం రోజున ఉదయం 11 గంటలకు పనులను పూర్తిచేసే తేదీని ప్రకటిస్తానని చెప్పడంతో,అక్కడి నుండి లబ్ధిదారులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి మాట మీద గౌరవంతో వెను తిరగడం జరిగింది.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏ వి కిరణ్ కుమార్,రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు నాకోటి నగేష్,చీమల రాజు,నాయకులు చెన్న మహేష్,కాజా అజీముద్దీన్,ఏలే శివ,తాడూరు బిక్షపతి,ఎన్నబోయిన జాంగిర్,ఇక్బాల్ చౌదరి,శాగంటి నరసింహ,కాజం,గుజ్జ పవన్,సిరిపంగ సుభాష్,వేముల కృష్ణ,నాగారం సూరజ్,అంజాద్,రొయ్యల పవన్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# అర్చకుల ప్రమోషన్లపై త్వరలో నిర్ణయం : మంత్రి కొండా సురేఖ



- **అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ ఆధ్వర్యంలో**
- **మంత్రి కొండా సురేఖను కలిసిన వేములవాడ అర్చకులు**

**ఎల్కతుర్తి మే 3(జనసముద్రం)**

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ ఆధ్వర్యంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం స్థానాచార్యులు, ప్రధాన అర్చకులు నెమలికొండ ఉమేష్ శర్మ, ఈశ్వరగారి సురేష్ శర్మ, అప్పల రాజశేఖర్ శర్మలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రాలను మంత్రికి అందజేశారు.ఈ సందర్భంగా అర్చక ప్రతినిధులు వేములవాడ క్షేత్రంలోని అర్చకులకు ప్రమోషన్లు కల్పించాలని, ప్రధాన దేవాలయాల అర్చకులను అసిస్టెంట్ కమిషనర్ క్యాడర్ నుంచి డిప్యూటీ కమిషనర్ క్యాడర్‌కు పదోన్నతి ఇవ్వాలని కోరారు.అలాగే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో దేవాలయాల్లో కొత్త అర్చకులు, ఉద్యోగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు.మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వేములవాడ క్షేత్ర అభివృద్ధికి రూ.170 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ఆగమ శాస్త్రానికి అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు. అలాగే బాసర, జోగులాంబ, కాళేశ్వరం, భద్రాచలం, భద్రకాళి, యాదగిరిగుట్ట తదితర ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.అర్చకుల ప్రమోషన్ల అంశాన్ని వారం రోజుల్లో పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారికి మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీఎమ్మెల్యే జైపాల్ యాదవ్



- **రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ జూన్ 3**

కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కడ్తాల్ మాజీ జెడ్పిటిసి ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారి జన్మదిన సందర్భంగా వారి నివాసంలో హరీష్ రావు గారిని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మాట్లాడుతూ హరీష్ రావు గారు నిరంతర ప్రజాసేవ, అంకితభావం,పరిపాలనా దక్షత మరియు తెలంగాణ అభివృద్ధికి చేసిన విశేష కృషిని కొనియాడారు.ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా హరీష్ రావు గారు ఎంతో మంది యువ నాయకులకు ఆదర్శమని పేర్కొన్నారు.ఆయన ఆయు ఆరోగ్యాలతో , సుఖసంతో షాలతో ఉండి ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో . మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ మాజీ వైసిపి ఆనంద్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మంగళపల్లి నరసింహ హెచ్‌ఆర్ మహేష్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ముస్లిం మైనార్టీల స్మశాన వాటికలలో హైమాక్స్ పోల్స్ ఏర్పాటు చేసి లైట్లు వేయండి



- **కౌన్సిలర్ ఎండి.లయిక్ అహ్మద్**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి ని మరియు మున్సిపల్ కమిషనర్ ని 30వ వార్డు కౌన్సిలర్ ఎండి.లయిక్ అహ్మద్ ఆధ్వర్యంలో కలిసి పట్టణంలోని ముస్లిం మైనార్టీల స్మశాన వాటికలలో హైమాక్స్ పోల్స్ ఏర్పాటు చేసి నూతన లైట్లు వేయాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది.దానికి వారు సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ ఇట్టి సమస్యను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన పోల్స్ వేయిస్తానని తెలుపడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి పట్టణ ముస్లిం మైనార్టీల పక్షాన వారు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా రాత్రి వేళలో చనిపోయిన వారి యొక్క అంతక్రియలు చేయాలంటే లైట్స్ లేని కారణంగా ఇబ్బందికరంగా ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ ఎండి.బురాన్‌ఉద్దీన్,మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ సుజాయతలీ కౌసర్,7వ వార్డు కౌన్సిలర్ కుక్కదువు పద్మ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ కొమిరెడ్డి రాములు జయంతి వేడుకలు



**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ మెట్ పల్లి జూన్ 3**

ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన మాజీ ఎమ్మెల్యే, సుప్రీంకోర్టు న్యాయవాది స్వర్గీయ కొమిరెడ్డి రాములు జయంతి ఉత్సవాలను స్థానిక విదిత్ రెడ్డి గార్డెన్, వెల్లుల్ల రోడ్ లో ఘనంగా నిర్వహించారు

ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత నాయకుడు స్వర్గీయ కొమిరెడ్డి రాములు ఆశయాలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రైసోద్దీన్, పట్టణ మాజీ అధ్యక్షుడు కుతుబోద్దీన్ పాషా కౌన్సిలర్లు కాజా అజీమోద్దీన్, మహమ్మద్ ముఖీం తదితరులు పాల్గొన్నారు

## కొంగల శివప్రసాద్ గారి జన్మదిన సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, రాష్ట్ర గొర్రెల మరియు మేకల అభివృద్ధి సహకార సంస్థ కార్పొరేషన్ చైర్మన్ సరిత తిరుపతయ్య గారు



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ జూన్ 3**

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వంగూర్ శివకుమార్ గారు, కల్వకుర్తి మండల అధ్యక్షుడు బాలరాజు గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ నే ఈ రాష్ట్రం లో ప్రత్యామ్నయం

- డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్
- తెలంగాణ రక్షణ సేన మానుకోట ఇంచార్జ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 3**

మహబూబాబాద్ జిల్లా లో తెలంగాణ రక్షణ సేన నాయకుల సమావేశం జిల్లాలోని షాదీ ఖానా యందు జిల్లా నాయకులు మహబూబాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గంధసిరి వేణు నాయకత్వం లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మానుకోట జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ రాష్ట్ర పరిశీలకులు కిషన్ నాయక్ గారు, రెండు నియోజకవర్గాల రాష్ట్ర పరిశీలకులు అభిలాష్ గౌడ్ హాజరైనారు ఈ సందర్బంగా మానుకోట జిల్లా



ఇంచార్జ్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా కార్యక్రమాన్ని గ్రామ గ్రామ నా నిర్వహణ చేయటానికి సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నాం అన్నారు ముందుగా 18 మండలాలు 03 మున్సిపాలిటీలో ఈ కార్యక్రమం నిర్వహణ చేస్తామని తర్వాత గ్రామీణ స్థాయిలో అన్ని గ్రామాల్లో టిఆర్ఎస్ జెండా ఎగురా వేస్తాం అన్నారు. ఈ రాష్ట్రము లో రాబోయే రెండేళ్లలో అధికారం లోకి వస్తామని దిమా వ్యక్తం చేశారు. పాంచా జన్య హామీలు ప్రజల్లోకి తీసుకెళ్ళితే చాలు ప్రజలే టిఆర్ఎస్ కు బ్రహ్మ రధం పడతారని అన్నారు.

గిరిజన జిల్లా గా ఉన్న మానుకోట జిల్లాలో గిరిజనులను ఫారెస్ట్ అధికారులు వేదిస్తున్న మురళి నాయక్ పట్టించుకోవడం లేదని ప్రతిపక్ష నాయకులు రవీందర్ రావు, శంకర్ నాయక్, సత్యవతి రాథోడ్ లు ప్రతిపక్షం గా ప్రశ్నించకుండా ఇంట్లో కూర్చుంటున్నారని ఏద్దేవా చేసారు

తధానంతరం 100 మంది యువకులు శ్రీకాంత్ గౌడ్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ లో చేరారు

ఈ కార్యక్రమం లో డోర్నకల్ ఇంచార్జి బోడ అనిల్ నాయక్, జిల్లా టిఆర్ఎస్ నాయకులు సట్ల శోభా నాగిరెడ్డి, అసిఫ్ అలీ, శ్యామ్ గౌడ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# మహబూబాబాద్ మున్సిపాలిటీ 33 వ వార్డు తీవ్ర జాప్యం అవుతున్న నూతన సమీకృత కూరగాయల మార్కెట్ ను తక్షణమే వినియోగంలోకి తేవాలని,

- బందీ అయిన గాంధీ విడుదల చేయాలన సిపిఐ చలో మున్సిపాలిటీ
- నాలుగు కోట్ల జనరల్ ఫండ్ నిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి
- సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్
- బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్
- కూరగాయల తోపుడు బండ్లు, కూరగాయల బుట్టలు మరియు కూరగాయల దండలు మెడలో ధరించి సిపిఐ వినూత్న నిరసన

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 3**

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బజార్ 33 వ వార్డు పరిధిలో గల సమీకృత కొత్త కూరగాయల మార్కెట్ ను వెంటనే వినియోగంలోకి తేవాలని ఐదేళ్లు గా బంధి అయిన గాంధీ పార్క్ ను విడుదల చేయాలని అంబేద్కర్ భవన్ ను అభివృద్ధి చేయాలని కోరుతూ నేడు సిపిఐ ఆధ్వర్యంలో కూరగాయల తోపుడు బండ్లు మరియు కూరగాయల బుట్టలు కూరగాయల దండలు మెడలో ధరించి వినూత్న నిరసన నిర్వహించి చలో మున్సిపాలిటీ కార్యక్రమం చేయడం జరిగింది ఈ





సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లుగా బందీ అయిన గాంధీ పార్క్ ను విముక్తి చేయాలన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రారంభించిన అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు సార్లు పూజలు నిర్వహించిన ఇంతవరకు కొత్త మార్కెట్ ప్రారంభం కాలేదు ఎందుకో కాకుండా చూస్తున్న అదృశ్య శక్తులు ఎవరో అన్నారు కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించిన రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి శిక్ష చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్ పూజలు చేసిన ఎందుకు ప్రారంభం అవుతలేదు అదృశ్య శక్తులు ఎవరు అన్నారు నాడు ప్రజలు కడుతున్న పన్నులు నల్ల పన్నుల రూపంలో వస్తున్న జనరల్ ఫండ్ నిధులు నాలుగు కోట్లు వెచ్చించి కాంట్రాక్టర్కు ఇచ్చి పనులు చేయించిన ఎందుకు ప్రారంభం అవుతలేదో అన్నారు నాలుకోట్ల జనరల్ ఫండ్ నిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు గత ఐదేళ్లుగా బందీ అయిన గాంధీ పార్క్ ను వెంటనే విముక్తి చేయాలన్నారు రాజకీయ క్రీడా సాంస్కృతిక ముఖ్యంగా శ్రీరామ నవమి వేడుకలు జరిగే ఉపయోగపడే గాంధీ పార్క్ జిల్లా కేంద్రంలో బందీ అవడం శోచనీయమని వెంటనే విడుదల చేసేలా అధికారులు ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గాంధీ పార్క్ లో నిర్మించిన అంబేద్కర్ భవన్ కు నిధులు వెచ్చించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు కన్యకాపరమేశ్వరి టెంపుల్ వద్ద గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన గుంచీలను ధ్వంసం చేసి వారిని రోడ్డున పడేశారని వారికి ప్రత్యామ్నాయంగా జీవనం కొనసాగించేందుకు ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేయాలన్నారు వెంటనే అధికారులు ప్రజాప్రతినిధులు చొరవచూపి కొత్త కూరగాయల మార్కెట్ను వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కూరగాయల మార్కెట్ వ్యాపారులకు అద్య భారం పడకుండా చేయాలని అధికారులను కోరారు ఈ సందర్భంగా కమిషనర్ వినోద్ కుమార్ కి వినతి పత్రం అందించారు సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్య త్వరలో పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు

ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ వార్డు కౌన్సిలర్లు రేషపల్లి నవీన్ నర్రా సంధ్యా శ్రావణ్, చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి వెలుగు శ్రావణ్ వంకాయలపాటి చిరంజీవి, కూరాకుల పాల్ మందశంకర్ ఎర్రోజు పద్మ ఎండి రఫీ గాదం శ్యాంప్రసాద్ యాదవ్ సాయి యూసుఫ్ రఫీ తోట రమేష్ బల్లెం శ్రీకాంత్ అల్లివేణు ఉప్పలయ్య రాగం మల్లయ్య బోళ్ల భద్రయ్య భీమరాజు వెంకన్న బాలాజీ వేణు సింగం ఉమా చిలువేరు వికాస్ మంద శీను రవి యాకయ్య రమేష్ సమ్మక్క తదితరులు పాల్గొన్నారు

# బడి బాట కార్యక్రమానికి ప్రారంభించిన సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్

**మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం, జూన్ 3, జనసముద్రం:-**

బుధవారం రోజున పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని పాఠశాలల బడిబాట కార్యక్రమం సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విజయకుమార్ మాట్లాడుతూ బడిఈడూ పిల్లలందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించడానికి ప్రజాప్రతినిధులందరూ సహకరించాలని కోరారు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలని వివరించడం జరిగింది . అలాగే ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుష్మ భూమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున అన్ని



సౌకర్యాలు ఈ ప్రభుత్వము అందజేస్తుందని వ్యక్తిగతంగా కూడా ప్రభుత్వ పాఠశాలలో కోసం సహాయం చేస్తానని వివరించారు ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు మెంబర్ ముద్రకొల హారికా రవి తమ పిల్లల్ని ఎంపీపీ ఎస్ అక్కపల్లి గూడా పాఠశాలలో చేర్పించడం జరిగింది . ఈ సందర్భంగా సర్పంచ్ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, శెట్టి రాజశేఖర్ మరియు ఉప సర్పంచ్ అప్పాల జలపతి మరియు వార్డు మెంబర్లు పిల్లి మల్లయ్య, మోసిన్ ఖాన్, మద్రిపల్లి అంజయ్య, అంగన్వాడీ టీచర్లు పొనకాలు గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ బడిలో చేర్పించడానికి ప్రజాప్రతినిధులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొల్ల రామన్న మరియు పంచాయతీ సెక్రెటరీ రేగొండ రాహుల్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# అడవులు ప్రకృతి సమతుల్యానికి దోహదపడతాయి : ఎఫ్ఆర్ఓ స్నేహలత.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి , జూన్ 3.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం ,ఈ-బయ్యారం అటవీశాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణపై అవగాహన కల్పించేందుకు సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ ర్యాలీ చేపట్టామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్నేహలత తెలిపారు. ర్యాలీ సందర్భంగా అటవీశాఖ అధికారులు, సిబ్బంది



అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, వృక్ష సంపద పెంపుదలపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ అడవులు ప్రకృతి సమతుల్యతకు మూలాధారమని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. అటవీ సంపదను కాపాడటం ద్వారా వన్యప్రాణులు, జీవ వైవిధ్యం రక్షించబడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు మాధవి, వెంకటేశ్వర్లు, అటవీశాఖ సిబ్బంది పాల్గొని పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీకి స్థానిక ప్రజలు కూడా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆటవిశాఖ సిబ్బంది, ఎఫ్బిఓ లు పాల్గొన్నారు.

# రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా 'గంగి ధన్‌రాజ్' నియామకం

**జన సముద్రం న్యూస్ జూన్ 3.దేవరకొండ. జిల్లా. నల్గొండ**

సమాజ సేవ, ప్రజా హక్కుల పరిరక్షణ మరియు అవినీతి నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ "రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ" ( ఆర్టిఐ ఎస్ఎస్) రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా (డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ ) మద్దుల్ మండలం, కొల్కులపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త గంగి ధన్‌రాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపకులు మరియు జాతీయ అధ్యక్షుడు కే. బాబురామ్ నాయక్ (ఎం .టెక్ , కాంటెస్టెడ్ ఎమ్మెల్యే) బుధవారం అధికారిక నియామక పత్రాన్ని జారీ చేశారు.

ఈ సందర్భంగా సంస్థ జాతీయ అధ్యక్షుడు బాబురామ్ నాయక్ మాట్లాడుతూ.. గంగి ధన్‌రాజ్ కి ఉన్న సేవాభావం, సామాజిక చైతన్యం, మరియు ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించినట్లు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం-2005 ( ఆర్టిఐ యాక్ట్ ) పై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడంతో పాటు, అవినీతి రహిత సమాజ స్థాపనకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ చురుగ్గా పనిచేస్తుందని



ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

జిల్లా అధ్యక్షుడిగా తన బాధ్యతలు ఇవేనని గంగి ధన్‌రాజ్ వెల్లడించారు

అవగాహన సదస్సులు జిల్లాలోని ప్రతి పౌరుడికి సమాచార హక్కు చట్టం-2005 పై పూర్తిస్థాయి అవగాహన కల్పించడం.

న్యాయమైన పరిష్కారాలు: బాధితులు, ప్రజల సమస్యలను చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించేందుకు సంస్థ తరపున నిరంతరం అండగా నిలవడం.

అవినీతిపై పోరాటం ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో అవినీతి నిరోధక కార్యక్రమాలను చురుగ్గా ముందుకు తీసుకెళ్లడం.

సంక్షేమ కార్యక్రమాలు సమాజ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో సంస్థ సభ్యులందరినీ భాగస్వాములను చేయడం.

తన నియామకానికి సహకరించిన సంస్థ జాతీయ అధ్యక్షుడు కే. బాబురామ్ నాయక్ కి, స్టేట్ లీగల్ కన్వీనర్ అడ్వకేట్ రమేష్ చౌహన్ కి మరియు సంస్థ ప్రతినిధులకు గంగి ధన్‌రాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంస్థ ఆశయాలకు లోబడి, ప్రతిష్టకు భంగం కలగకుండా జిల్లాలో. ఆర్టీఐఎస్ఎస్. బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. గంగి ధన్‌రాజ్ జిల్లా అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల జిల్లాలోని పలువురు సామాజిక కార్యకర్తలు, మేధావులు మరియు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీపీఆర్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన కోర్టు కానిస్టేబుల్ భాస్కర్.

- జిల్లా కోర్టు ఆవరణలో గుండె నొప్పితో కుప్పకూలిని వ్యక్తికి సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కొనరావుపేట కోర్టు కానిస్టేబుల్ భాస్కర్.
- కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ ని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 03**



జిల్లా కోర్టు ఆవరణలో ఇల్లంతాకుంట మండలం కట్కూరు గ్రామానికి చెందిన వెంకటేశం కోర్టు కి హాజరు కాగా అకస్మాత్తుగా గుండె నొప్పితో కుప్పకులగా అక్కడే ఉన్న కొనరావుపేట పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ సకాలంలో స్పందించి సీపీఆర్ చేయడంతో బాధితుడు స్పృహలోకి రావడంతో పాటు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.

కానిస్టేబుల్స్ చాకచక్యంగా వ్యవహరించడంతో వెంకటేశం ప్రాణాలతో బయటపడ్డారు. సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ లను నెటిజన్లు అభినందిస్తున్నారు

హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి తక్షణం సాయపడేలా పోలీసులకు ఉన్నతాధికారులు ఇప్పించిన సీపీఆర్ శిక్షణ ఓ నిండు ప్రాణం నిలబెట్టింది

# శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి,

- లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 3, 2026:**

గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్సెటీఐ) మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల తయారీపై అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి అన్నారు. బుధవారం ఆర్సెటీఐ మంచిర్యాల లో ఏర్పాటు చేసిన 14 రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యా కార్యక్రమ అధికారి శ్రీనివాస్, ఆర్సెటీఐ సంచాలకులు ఆశిష్ వార్లే, కార్మల్ పాఠశాల ప్రిన్సిపల్ సారూప్య లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూట్ ఉత్పత్తుల రంగంలో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, ఆర్సెటీఐ ప్రత్యేక శిక్షకుల ద్వారా జూట్ బ్యాగుల తయారీకి సంబంధించిన సాంకేతిక అంశాలు, నాణ్యత ప్రమాణాలు, ముడి పదార్థాల ఎంపిక,



ఉత్పత్తి ప్రక్రియ తదితర అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు, మార్కెటింగ్ టెక్నిక్స్, వ్యాపార నిర్వహణ, వ్యక్తిత్వ వికాసం, ఇతర నైపుణ్యాభివృద్ధి అంశాలపై కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తైన అనంతరం స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలనుకునే అభ్యర్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు, అర్హులైన వారికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 3, 2026:**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలంలోని ఓం రైస్ మిల్, బెజ్జాల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, అన్నపూర్ణ రైస్ మిల్, కిష్టాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, సుముఖ గోదాం లను మండల తహసిల్దార్ వనజా రెడ్డి తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం దాదాపు 1 లక్ష 60 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు. హమాలీల సమస్యను అధిగమించేందుకు స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని



తెలిపారు. పెద్దపల్లి, కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2 గోదాములను ఇచ్చారని, అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలుగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసారి ధాన్యం తరలించేందుకు ట్రాక్టర్లను సైతం వినియోగించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంటను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని, నిర్దేశిత సి.ఎం.ఆర్. లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# భీమారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం,

- యువత ఆటల్లో రాణించాలి: భీమారం ఎస్సై ఏ. రాజేందర్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 3, 2026:**

భీమారం మండల కేంద్రంలోని క్రికెట్ గ్రౌండ్ లో భీమారం ప్రీమియర్ లీగ్ క్రికెట్(2026) పోటీలను బుధవారం రోజున భీమారం ఎస్సై ఏ. రాజేందర్, భీమారం సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి ప్రారంభించారు, ఈ సందర్భంగా భీమారం ఎస్సై ఏ. రాజేందర్, మాట్లాడుతూ ఇంత చక్కటి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్టు, యువత గంజాయి, డ్రగ్స్, మద్యం, ఆన్లైన్ పేకాట, లాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి పౌరులుగా సమాజంలో రాణించాలని, క్రికెట్ ఆడటం వలన శారీరకంగా బలంగా తయారు కావచ్చునని, ఆటల వల్ల స్నేహపూర్వక సంబంధాలు మెరుగుపడతాయని భవిష్యత్తులో వాటి వల్ల ఎంతో ఉపయోగం పొందవచ్చునని అన్నారు,



భీమారం సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి మాట్లాడుతూ భీమారం మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి క్రికెట్ ఆడడానికి యువకులు ముందుకు రావడం చాలా మంచి విషయమని, యువత ఆటల్లో రాణించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రికెట్ క్రీడాకారులు, గ్రామస్తులు, పాల్గొన్నారు

# బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 3, 2026:**





బెల్లంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను మండల తహసిల్దార్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతి, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలని, సంబంధిత అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పని చేయాలని, పెండింగ్ అంశాలను వెంటనే పరిష్కరించి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రతిపాదిత నూతన డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించి ఘన వ్యర్థాల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు, భూ లభ్యత, పర్యావరణ ప్రమాణాల అమలుపై చర్యలు చేపట్టాలని, పట్టణ పరిశుభ్రతను మెరుగుపర్చేందుకు ఆధునిక వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను అభివృద్ధి చేయాలని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్, పాత డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్, భూ సంబంధిత అంశాలు, నిర్వహణ పరిస్థితులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మార్కెట్ యార్డ్‌లోని ఆక్రమణలను పరిశీలించి ప్రజా అవసరాలకు సంబంధించిన స్థలాలను ఆక్రమణల నుండి విముక్తం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చట్టపరమైన చర్యలతో ఆక్రమణలను తొలగించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు మంజూరైన బిల్లులు, గృహ నిర్మాణ పురోగతి, సమస్యలను పరిష్కరించేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. బెల్లంపల్లి నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) హోదాలో బెల్లంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎన్నికల సేవలు, ఓటరు జాబితా సంబంధిత సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల పర్యవేక్షకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాల నిర్వహణ, దరఖాస్తుల పరిష్కారం, ఎన్నికల విధుల నిర్వహణలో పారదర్శకత పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ సిబ్బంది, ఎన్నికల పర్యవేక్షకులు, కౌన్సిలర్లు, సంబంధిత

# ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్ జన్మదిన వేడుకలు

**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ మహమ్మద్ అఫ్రోజ్ జూన్ 3మెట్ పల్లి :**





టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్ పుట్టినరోజు వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించి, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అజీమ్ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు మహమ్మద్ అఫ్రోజ్, పింజరి శివ,జిల్లా కార్యవర్గ సభ్యులు, బాషెట్టి హరీష్,సాజిద్, సమీ, ఈసి మెంబర్లు అహ్మద్, సోహైల్, రఫీ,గంగాధర్, అమ్ముల ప్రవీణ్,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, అప్పం చిన్నారెడ్డి, బురాం నారాయణ,మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, 20వ,వార్డు కాన్సిలర్ మసూల ప్రవీణ్, మాజీ పట్టణాధ్యక్షుడు కుతుబొద్దీన్ పాషా, ఏశమేని గణేష్,న్యాయవాది రాంపెల్లి జగన్, గోదూరు టీవీ ఫోక్ ఛానెల్ ఫేం గోపు లలితమ్మ లు పాల్గొన్నారు

# బడిబాటతో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త ఊపు

**చింతపల్లి, జూన్ 3 :జనసముద్రం న్యూస్ ప్రతినిధి**





ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.బుధవారం చింతపల్లి మండలం తీదేడు ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు మౌలిక వసతులు, ఆధునిక సదుపాయాలు, డిజిటల్ తరగతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరుస్తూ పూర్తి స్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన అందిస్తున్నట్లు పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మన ఊరు -- మన బడి' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, అభివృద్ధిలో గ్రామ ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, గంటెల అలివేలు సోమయ్య, రెడ్డి పద్మ పరమేష్, తీదేడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు సిమర్ల శ్రీను యాదవ్, వీరమల్ల వెంకటయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రునికి 'పదో తరగతి' స్నేహితుల అండ.. రూ. 42,500 ఆర్థిక సాయం

- షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో కాలు కోల్పోయి దీనావస్థలో ఉన్న ఉడుగుల అశోక్ కుటుంబం
- మానవత్వం చాటుకున్న 2006 టెన్త్ క్లాస్ బ్యాచ్ మరియు హైదరాబాద్ అల్కాపురి బ్యాడ్మింటన్ క్లబ్

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3:**



విపత్కర పరిస్థితుల్లో ఉన్న ఒక తోటి స్నేహితుడిని ఆదుకునేందుకు.. తాము చదువుకున్న స్కూల్ రోజులను గుర్తుచేసుకుంటూ పూర్వ విద్యార్థులు చూపిన మానవత్వం స్థానికంగా పలువురిని కదిలించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామానికి చెందిన ఉడుగుల అశోక్ అనే యువకుడు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. గత రెండేళ్ల క్రితం జరిగిన ఒక దురదృష్టకర షార్ట్ సర్క్యూట్ కారణంగా అతడి కాలు పూర్తిగా దెబ్బతిని, నడవలేని స్థితికి చేరుకున్నాడు. ఫ్యామిలీ కి పెద్ద దిక్కు అయిన అశోక్ మంచానికే పరిమితం కావడం, మరోవైపు అతడి తల్లి ఆరోగ్యం కూడా క్షీణించడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది.కదిలించిన స్నేహ బంధం..తమ తోటి మిత్రుడి కుటుంబం అనుభవిస్తున్న నరకయాతనను గమనించిన అశోక్ స్నేహితులు తక్షణమే స్పందించారు. 2006 వ సంవత్సరానికి చెందిన పదో తరగతి క్లాస్‌మేట్స్ అంతా ఒక తాటిపైకి వచ్చి, తమ వంతుగా రూ. 27,500 ల విరాళాలు సేకరించారు. అదేవిధంగా, వారి క్లాస్‌మేట్ అయిన అడిదల జానకిరామ్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని.. తాను సభ్యుడిగా ఉన్న హైదరాబాద్‌లోని 'అల్కాపురి బ్యాడ్మింటన్ క్లబ్' ద్వారా మరో రూ. 15,000 ల ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు.బాధిత కుటుంబానికి, అశోక్ భార్యకు నగదు అందజేత.స్నేహితుల సమిష్టి కృషితో సేకరించిన మొత్తం రూ. 42,500 ల ఆర్థిక సహాయం నాడు అశోక్ భార్యకు మిత్రులందరి సమక్షంలో సాదరంగా అందజేశారు. ఈ క్లిష్ట సమయంలో తమ కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని, దేవుడిలా వచ్చి ఆదుకున్న 2006 పదో తరగతి మిత్రులందరికీ, అలాగే హైదరాబాద్ అల్కాపురి బ్యాడ్మింటన్ క్లబ్ నిర్వాహకులకు అశోక్ మరియు అతని భార్య, కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి మిత్రులు పాల్గొన్నారు.ఊడుగుల అశోక్ కుటుంబానికి 42,500 రూపాయలను ఆర్థిక సాయం 2006 టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థులు అందించారు.

# బుగ్గరాజేశ్వర తండాలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ 4.10 లక్షల మంజూర్

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 03**





బుగ్గరాజేశ్వర తండాలో ఉపాధి హామీ పథకం ద్వారారూ 4.10 లక్షల మంజూర్ రూపాయల పనులు వ్యవసాయ పొలాలకు ఉపాధి హామీ కూలీలతోట్రాక్టర్ల ద్వారా మొరము పోయుచున్న రోడ్ల పనులను పరిశీలించడం జరిగింది. సర్పంచ్ అజ్మీర తిరుపతి నాయక్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగున్న పని వ్యవసాయ దారులకు వర్షాకాలము లో రోడ్లు ఉపయోగ కరంగా ఉంటుయి అన్నారు ఈ సి రాజు టి ఏ నాగరాజు, ఎఫ్ ఏ గణేష్ వార్డు సభ్యులు రమేష్ పంచాయతీ కార్యదర్శి సంపత్ మెట్ దేవేందర్ డి రమేష్ మోహన్ పాల్గొన్నారు

# ఎల్బీనగర్ సర్కిల్‌లో యథేచ్ఛగా అక్రమ షెడ్ నిర్మాణం

- ప్రజావాణి ఫిర్యాదులకూ పైసా విలువ లేదు.. నోటీసులు కేవలం 'తూతూ మంత్రమే'!
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఏసీపీ ప్రతాప్: స్థానికుల తీవ్ర ఆగ్రహం

**ఎల్బీనగర్, జనసముద్రం :**



అక్రమ నిర్మాణాల విషయంలో హైకోర్టు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసినా, ఉన్నతాధికారులు కఠిన ఆదేశాలు జారీ చేసినా.. ఎల్బీనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు మాత్రం నిబంధనలను తుంగలో తొక్కి రోడ్డుపై భారీ అక్రమ షెడ్లు వెలుస్తున్నా, సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం సందేహాలు కలిగిస్తున్న విషయం.

### రోడ్డుపైనే అక్రమ నిర్మాణం.. పట్టించుకోని అధికారులు!

ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని బీడీరెడ్డి గార్డెన్ నుండి నంది హిల్స్ వెళ్లే ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న ఒక భారీ అక్రమ షెడ్ స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఈ నిర్మాణం జరుగుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నా.. టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. స్థానిక కాలనీవాసులు ఈ అక్రమ నిర్మాణంపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు నమోదు చేసినా ఫలితం లేకుండా పోయింది స్థానికులు వాపోతున్నారు. అధికారులు కేవలం రికార్డుల కోసమే నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో నిర్మాణాన్ని అడ్డుకునే ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

ఈ అక్రమ వ్యవహారం వెనుక టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ అర్చన ప్రోత్సాలం ఉండొచ్చని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఎల్బీనగర్ సర్కిల్‌లో ఎలాంటి అక్రమ నిర్మాణాలైనా యథేచ్ఛగా చేసుకోవచ్చనే టాక్ గట్టిగా వినిపిస్తోంది. దీనికి తోడు చైన్‌మెన్ సత్యనారాయణ పాత్ర కూడా ఇందులో కీలకంగా మారినట్లు సమాచారం. ఇక క్షేత్రస్థాయిలో ఇంత జరుగుతున్నా, ఏసీపీ ప్రతాప్ మాత్రం అంతా బాగుందన్నట్లు వ్యవహరించడం వెనుక అసలు మతలబు ఏమిటని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు.

### ప్రజావాణి ఫిర్యాదులకు రక్షణ ఏది?

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజావాణి'లో ఫిర్యాదు చేసినా సమస్యలు పరిష్కారం కాకపోతే, సామాన్య ప్రజలు ఎవరిని ఆశ్రయించాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్లే కింది స్థాయి సిబ్బంది అవినీతికి అలవాటు పడి, అక్రమ నిర్మాణాలకు కొమ్ముకాస్తున్నారని మండిపడుతున్నారు. జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఎల్బీనగర్ సర్కిల్ బీడీరెడ్డి గార్డెన్ రహదారిలో జరుగుతున్న అక్రమ షెడ్ నిర్మాణాన్ని కూల్చివేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన టీపీఎస్ అర్చన, ఏసీపీ ప్రతాప్, చైన్‌మెన్ సత్యనారాయణలపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ధాన్యం తరలింపునకు అదనపు లారీలు కేటాయించాలి,

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 3, 2026: మంచిర్యాల**



జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేయబడిన వరి ధాన్యం తరలింపునకు అదనపు లారీలు కేటాయించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని కొత్తూరు గ్రామంలో గల జై యోగేశ్వర రైస్ మిల్లును తహసీల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు, మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో తరలించబడిన ధాన్యాన్ని లారీల నుంచి త్వరితగతిన దిగుమతి చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లర్ ను ఆదేశించారు. ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేసి, లారీల నిల్వ సమయాన్ని తగ్గించాలని సూచించారు.అనంతరం లక్షెట్టిపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో ఐకేపీ సీసీలు, పీఏసీఎస్ సీసీలు, సెక్టార్-1 సిబ్బంది, రవాణా గుత్తేదారుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే తరలించేందుకు అదనపు వాహనాలను ఏర్పాటు చేయాలని రవాణా గుత్తేదారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, రవాణా, దిగుమతి ప్రక్రియలు జాప్యం కాకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి, రైతులకు సకాలంలో సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం .

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 3.**



పినపాక మండలంలోని సీతారాంపురం, గ్రామ పంచాయతీలో రూ.12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనాన్ని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఘనంగా ప్రారంభించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, మహిళలు మరియు చిన్నారుల సమక్షంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు మెరుగైన విద్య, పోషకాహారం మరియు ప్రాథమిక సదుపాయాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. అంగన్‌వాడీ భవనం నిర్మాణం ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. పిల్లల ఆరోగ్యం, విద్య మరియు సంక్షేమం విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ శ్రీనివాస్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్ కుమార్, పి ఆర్ ఏ ఈ వంశీ, ఆర్ ఐ లు శ్యాంసుందర్, రమేష్, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రాజెక్ట్ అధికారిగా అవార్డు అందుకున్న భద్రాచలం ఐటిడిఏ పిఓ శ్రీ రాహుల్

**జనసముద్రం న్యూస్ జూన్ 03 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న గిరిజన సంక్షేమ పథకాలు అమలులో అంకిత భావం నిబద్ధత మరియు గిరిజనుల సంక్షేమం కొరకు అభివృద్ధి పట్ల విశిష్ట సేవలు అందించినందుకు గాను ఉత్తమ ప్రాజెక్టు అధికారిగా అవార్డు అందుకోవడం జరిగిందని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

బుధవారం నాడు ఢిల్లీలోని విజ్ఞాన భవన్లో జరిగిన జాతీయ పీవోస్ కార్పొరేషన్ లో దేశంలోని ఉత్తమ ప్రాజెక్టు అధికారిగా అవార్డును నీతి అయోగ్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్ ట్రైబల్ అఫైర్స్ మినిస్ట్రీస్ సెక్రెటరీ రంజాన్ చోప్రా చేతుల మీదుగా ఐదు లక్షల రూపాయల ప్రోత్సాహ పురస్కారాన్ని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తో కలిసి అందుకోవడం జరిగిందని ఆయన అన్నారు.




అవార్డు అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాటుచేసినగిరిజన మ్యూజియం, ఎస్ సి హెచ్ జి మహిళలు గిరిజన రైతులు చిన్న తరహా పరిశ్రమలు నడుపుకుంటున్న గిరిజన మహిళలకు ఆర్థికంగా చేయూత అందించడానికి ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్ మరియు జిపిఎస్ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు విద్యార్థిని విద్యార్థులకు ఉద్దీపకం మరియు కెరీర్ గైడెన్స్ అమలు చేయడం గిరిజన తెగల గోత్రాల సేకరణ చేసి ఇలవేల్పుల చరిత్ర తో పాటు క్రీడల ప్రోత్సాహం తదితర కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేసినందుకు ఈ పురస్కారం లభించిందని అన్నారు.

మంచిర్యాల జిల్లాలో స్థానిక సంస్థల జేసీగా పని చేసినప్పుడు బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీ సెస్ అవార్డును గవర్నర్ చేతులు మీదుగా బెస్ట్ రూరల్ టూరిజం అవార్డును ముఖ్యమంత్రి చేతులు మీదుగా ఆదివాసి గిరిజనుల ఐక్యవేదిక తరపున ఆదివాసి వికాసరత్న బిరుదును అందుకోవడం జరిగిందని ఐటిడిఏ సంక్షేమ పథకాలు మరియు గిరిజనుల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నందుకు ఇప్పుడు జాతీయ స్థాయిలో అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# యమునా నది పుష్కరాలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ..

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 03 జూన్ (జనసముద్రం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ( టీఎస్ ఆర్టీసీ) కుషాయిగూడ డిపో ఆధ్వర్యంలో యమునా నది పుష్కరాల సందర్భంగా ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ వి. వేణుగోపాల్ తెలిపారు. జూన్ 7వ తేదీన ప్రారంభమయ్యే ఈ యాత్ర మొత్తం ఏడు రోజుల పాటు కొనసాగుతుంది. యాత్రలో భాగంగా భక్తులు క్రింది పుణ్యక్షేత్రాలను దర్శించుకునే అవకాశం ఉంటుంది అని తెలిపారు.




శారద శక్తిపీఠం, ప్రయాగ్రాజ్ ,వారణాసి (కాశి),అయోధ్య , ఉజ్జయిని,ఓంకరేశ్వర్ జ్యోతిర్లింగం యాత్రలకు టికెట్ ధర ఒక్కొక్కరికి 8,000 గా నిర్ణయించారు.
రిజర్వేషన్ వివరాల కోసం సంప్రదించవలసిన నంబర్లు 9603549388, 9959226145 ఆసక్తి గల భక్తులు ముందస్తుగా తమ సీట్లను రిజర్వ్ చేసుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు .

# తీదేడు గ్రామ కార్యదర్శిగా భాదిని అశోక్ సేవలు అభినందనీయం

**చింతపల్లి, జూన్ 3 :జనసముద్రం న్యూస్ ప్రతినిధి**

తీదేడు గ్రామ అభివృద్ధికి గ్రామ కార్యదర్శిగా భాదిని అశోక్ అందించిన సేవలు అభినందనీయమని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.
చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో గత 6 సంవత్సరాలు 6 నెలల పాటు గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహించిన భాదిని అశోక్, బదిలీపై తక్కళ్లపల్లి గ్రామానికి కార్యదర్శిగా బదిలీ కావడంతో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించి అందరి మన్ననలు పొందారని తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయన చేసిన సేవలు గ్రామ ప్రజలకు ఎప్పటికీ





గుర్తుండిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్లు ఉలుపాల శేఖర్ రెడ్డి, ధరణిపతి రమణారావు, సోనగంటి గోవర్ధనాచారి, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, శివర్ల పర్వతాలు యాదవ్ గ్రామస్తులు మద్రు రామారావు, సిమర్ల శ్రీను యాదవ్, బొడ్డు ఆంజనేయులు, వీరమల్ల జగదీష్, మద్రు శ్రీనివాసరావు, మద్రు రంగారావు, దాసరి మల్లయ్య, గంటెల చంద్రయ్య, రాశిక పాండయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిండిలో అప్రెంటిస్ మేళా




**జనసముద్రం న్యూస్ జూన్ 03: డిండి :-**

నల్లగొండ జిల్లా తోపాటు నాగర్ కర్నూల్ జిల్లాలో ఐటిఐ చదువుకున్న యువతి,యువకులకు గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ/ ఏటీసీలో జూన్ 8వ తారీఖున ఉదయం 10 గంటలకు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నట్లు డిండి ఐటిఐ ప్రిన్సిపాల్ ఎస్పి లక్ష్మణస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు పైబడిన ఐటిఐ చదువుకున్న అభ్యర్థులు అప్రెంటిస్ మేళాలో పాల్గొనాలని సూచించారు. పలు గుర్తింపు పొందిన కంపెనీలు ఈ అప్రెంటిస్ మేళాలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. మేళాలో ఎంపికైె అప్రెంటీస్ చేయు అభ్యర్థులకు అప్రెంటిస్ యాక్ట్ ప్రకారం స్టైఫండ్ పొందే అవకాశం ఉందన్నారు. అభ్యర్థులు వారి అప్రెంటిస్ రిజిస్ట్రేషన్ ప్రొఫైల్,సర్టిఫికెట్స్ జిరాక్స్ సెట్ తీసుకురావాలని,మరిన్ని వివరాలకు 9492182944 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

# కొల్చారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ...

**- పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలి......**
**- నంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.....**
**- మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.....**

**కొల్చారం, జూన్03( జన సముద్రం న్యూస్):-**

మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు బుధవారం కొల్చారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది విధుల నిర్వహణ, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి





చేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించే దిశగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, బీట్ వ్యవస్థ అమలు, నేరాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించిన ఎస్పీ, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని, సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐ మహమ్మద్ మోహినొద్దీన్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో టిడిపి సమావేశం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 3:**

రాజంపేట ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాలు మేరకు బుధవారం ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ ఆఫీసులో గ్రామ కమిటీ అధ్యక్షులు యూనిట్ ఇన్చార్జులు బూత్ కన్వీనర్లకు సమావేశం జరిగినది. సమావేశంలో కొన్ని సమస్యలు వారితో మాట్లాడడం జరిగినది. అందులో ప్రతినెల మొదటి బుధవారం రోజు యూనిట్ ఇన్చార్జి గ్రామ కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో బూత్ కన్వీనర్లు కో కన్వీనర్లు బి ఎల్ ఏ లు ఆ యూనిట్లో నాయకులు కలిసి సమావేశం నిర్వహించాలని తెలియజేశారు అదేవిధంగా నెలలో రెండో బుధవారం రోజు మండలంఆఫీసులో సమావేశం జరపాలని తెలియజేశారు ఇందులో పాల్గొన్న నాయకులు మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య క్లస్టర్ఇన్చార్జి తుమ్మలగుంట ఈశ్వరయ్య యూనిట్ ఇంచార్జి మౌలాలి చంద్రపాల్ బాలకృష్ణ చెన్నయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు నరసింహులు బూత్ కన్వీనర్ టి వెంకటయ్య ఎల్లయ్య రాజశేఖర్ నాయకులు బొబ్బిలి రాయుడు లక్ష్మిరెడ్డి ఐవారయ్య కత్తి చంద్ర శేషారెడ్డి రాజా పాల్గొన్నారు

# అత్యవసర వైద్య నిమిత్తం రూ.3 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3:**

అశ్వాపురం మండలంలోని సంద్రలబోడు గ్రామానికి చెందిన సీరపు అపర్ణకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ.3 లక్షల విలువ గల ఎల్ఓసీ పత్రాన్ని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్సకు దూరం కాకుండా ప్రభుత్వం అనేక ఆరోగ్య సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అంశమని పేర్కొన్నారు. సీరపు అపర్ణకు అవసరమైన వైద్య చికిత్స కోసం రూ.3 లక్షల ఎల్ఓసీ మంజూరు కావడం ఆనందంగా ఉందని, ఈ సహాయం వారి కుటుంబానికి ఎంతో ఉపశమనం కలిగిస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమమే తన ధ్యేయమని, అవసరమైన సమయంలో ప్రతి కుటుంబానికి అండగా నిలవడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.



ఎల్ ఓ సి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే పాయం.

# టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డికి అధిష్టానం ఇవ్వాలి

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి అనునిత్యం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకు వెళ్లడంతో పాటు,ప్రధాన ప్రతిపక్ష పార్టీ చేస్తున్న తప్పుడు ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండిస్తూ,పార్టీ ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్న నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డి. అదే విధంగా తన దగ్గరకు వచ్చే కార్యకర్తల కష్టాలను తీరుస్తూ ముందుకు సాగుతున్న వ్యక్తి కిరణ్ కుమార్ రెడ్డి. అలాంటి వ్యక్తికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చినట్లయితే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుంది. కనుక అధిష్టానం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి అన్నారు.

# నెమరగోములలో చెరువును తలపిస్తున్న రోడ్లు

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల గ్రామంలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమై చెరువును తలపిస్తున్నాయి. ప్రతి సారీ చిన్నపాటి వర్షం పడిన రోడ్లపైకి వర్షపు నీరు వచ్చి చేరుతుంది. వర్షపు నీరు ఎటు వెళ్లే మార్గం లేక రోడ్లపై నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. ఇకనైనా రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని,అంతేకాకుండా సిసి రోడ్లు రాళ్లు తేలి,గుంతల మయం కావడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చి మరమ్మత్తులు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్ గా అందరూ సమన్వయం తో పనిచేయాలి

**•సదాశివపేట కార్యకర్తల సమావేశం లో సదాశివపేట వ్యవహారాల ఇంచార్జ్ తోపాజి అనంత్ కిషన్.**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు పని చేయాలని టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్ అన్నారు. బుధవారం సదాశివపేట పేట పట్టణం లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సదాశివపేట కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ గా తోపాజి అనంత్ కిషన్ నియామకం అయిన అనంతరం జరిగిన మొదటి సమావేశం ఇది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తోపాజి అనంత్ కిషన్, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తోపాజి అనంత్ కిషన్ మాట్లాడుతూ సదాశివపేట మున్సిపాలిటీ లో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లు, వార్డ్ ఇంచార్జి లు అందరూ సమన్వయం తో పనిచేయాలన్నారు. ఎవరి వార్డు పరిధి లో వారు పనిచేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులు గెలవని వార్డుల్లో వార్డ్ ఇంఛార్జ్ లదే పూర్తి బాధ్యత వహించాలన్నారు. కాంగ్రెసు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. జగ్గారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి సారథ్యం లో వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మునిపల్లె సత్యనారాయణ, చిరు, వాసిం,సిద్దన్న, కంది కృష్ణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీహరి, పట్నం సుభాష్, చోటు భాయ్,మున్సిపల్ కౌన్సిలర్లు శంకర్ గౌడ్, అరుణ్ కుమార్, నాగరాజు, నర్సింలు, విష్ణు వర్ధన్ రెడ్డి, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# సబ్ ఇన్స్పెక్టర్ ల ను మర్యాదపూర్వకంగా కలసి మ్యాంగో(ఫ్రూట్స్ )ను అందించిన

**•ఎం.వి.ఎస్ ఫౌండేషన్ హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు!**

ఇటీవల కాలంలో ఎం వి ఎస్ ఫౌండేషన్ హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ ఉచిత హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించి శాంతి భద్రతలు కాపాడిన సందర్భంగా సెక్టార్ టు ఎస్సై కే.రాజు మహిళా సబ్ ఇన్స్పెక్టర్ గౌరీశ్వరి ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞత అభినందనలు తెలిపి మామిడిపండ్ల బాక్సులను అందజేసిన ఎం వి ఎస్ ఫౌండేషన్ హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు గుంజా శివకుమార్ (వెంకీ),మామిడి విజయ్,మాదాసు టైటస్

# గన్నవరంలో వైఎస్సార్‌సీపీ బూత్ లెవల్ ఏజెంట్ల సదస్సు




గన్నవరం: జన సముద్రం న్యూస్

కృష్ణాజిల్లా గన్నవరంలోని ఎస్.ఎం. కన్వెన్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల కోసం ప్రత్యేక ఓటర్ల నమోదు ప్రక్రియపై అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పేర్ని నాని, వరికూటి అశోక్ బాబులతో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల నుండి పెద్ద సంఖ్యలో బూత్ లెవల్ ఏజెంట్లు హాజరయ్యారు

**వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఐక్యతే బలం: పేర్ని నాని**

ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ, మోడీ, చంద్రబాబు, లోకేష్‌లు కలిసి వచ్చినా వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఓటును ఎవరూ ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండేళ్లు నిండకముందే దివాలా తీసిందని విమర్శించారు. టీడీపీ కార్యకర్తలు ఏ కార్యాలయాలకు వెళ్లినా పనులు కావడం లేదని, ఎమ్మెల్యేలు తమ సొంత కూటమి నాయకుల ఫోన్లు కూడా ఎత్తడం లేదని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ తీరుపై మండిపడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో డిప్యూటీ సీఎంగా ఉంటూ తెలంగాణలో రాజకీయ సమావేశాలు పెట్టడం విడ్డూరమని, కాపు కులస్తులను మభ్యపెట్టేందుకే ఆయన ఇటువంటి నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు.

**కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి: వల్లభనేని వంశీ**

మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తపై బాధ్యత మరింత పెరిగిందని గుర్తు చేశారు. ఓట్ల నమోదు ప్రక్రియలో ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, నియోజకవర్గంలో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. కార్యకర్తలకు ఏ అవసరం వచ్చినా తాను అక్కడ ఉంటానని భరోసా ఇచ్చారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయానికి ( ఏపీ సీ ఎన్ ఎఫ్ ) ప్రతిష్టాత్మక అంతర్జాతీయ అవార్డు




**ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ ( ఏపీ సీ ఎన్ ఎఫ్ ) కార్యక్రమానికి "ఫుడ్ ప్లానెట్ ప్రైజ్2026" రావడం పట్ల జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.కన్నయ్య సంతోషం వ్యక్తం**

నెల్లూరు, జూన్ 3, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

రాష్ట్రంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమానికి మరోసారి ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభించడం గర్వ కారణం. స్వీడన్‌కు చెందిన 'కర్ట్ బర్గ్‌ఫోర్స్ ఫౌండేషన్'

పర్యావరణ పరిరక్షణ, ఆహార వ్యవస్థల పరివర్తన కోసం ఇచ్చే ఈ పురస్కారం ప్రపంచంలోనే అతిపెద్ద పర్యావరణ అవార్డు అని, ఈ అంతర్జాతీయ పురస్కారం లభించడం రాష్ట్రానికే కాకుండా దేశానికే ఎంతో గౌరవాన్ని తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ కి, రైతు సాధికార సంస్థ ( ఆర్ వై ఎస్ ఎస్ ) గౌరవ కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు

టి. విజయకుమార్ కి ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని విజయవంతంగా అనుసరిస్తున్న మహిళలకు, రైతులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

ఏపీ సీ ఎన్ ఎఫ్ కి "ఫుడ్ ప్లానెట్ ప్రైజ్2026" రావడం గర్వకారణం: ప్రకృతి వ్యవసాయ డి. పి. ఎం కె. కన్నయ్య.

# భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు నేటి నుండి నుండి 6 వరకు జిల్లాలో పర్యటన:-జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



నెల్లూరు, జూన్ 03, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు నేటి నుండి 6వ తేదీ వరకు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జూన్ 4వ తేదీ (గురువారం) ఉదయం 8.15 గంటలకు చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్ నుండి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరి, ఉదయం 10.13 గంటలకు గూడూరు జంక్షన్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారని తెలిపారు. అక్కడి నుండి ఉదయం 10.15 గంటలకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి, ఉదయం 10.45 గంటలకు వెంకటాచలం మండలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌కు చేరుకుంటారని పేర్కొన్నారు.

అనంతరం సాయంత్రం 5.00 గంటలకు స్వర్ణభారత్ ట్రస్ట్ నుండి బయలుదేరి, సాయంత్రం 5.45 గంటలకు నెల్లూరులోని అన్నమయ్య సర్కిల్ (ఎన్‌టీఆర్ సర్కిల్)కు చేరుకుని, ప్రముఖ గాయకుడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమం అనంతరం రాత్రి 7.45 గంటలకు అక్కడి నుండి బయలుదేరి, రాత్రి 8.25 గంటలకు స్వర్ణభారత్ ట్రస్ట్‌కు చేరుకుని బస చేస్తారని తెలిపారు.

జూన్ 5వ తేదీ (శుక్రవారం) ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వెంకయ్య నాయుడు వెంకటాచలం మండలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లోనే బస చేయనున్నారని తెలిపారు.

జూన్ 6వ తేదీ (శనివారం) ఉదయం 5.30 గంటలకు స్వర్ణభారత్ ట్రస్ట్ నుండి బయలుదేరి, ఉదయం 7.00 గంటలకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారని పేర్కొన్నారు. అక్కడి నుండి ఉదయం 7.55 గంటలకు ఇండిగో విమానంలో బయలుదేరి, ఉదయం 9.15 గంటలకు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# టిట్కో ఇల్లు రాని లబ్ధిదారులకు కట్టిన సొమ్ము తిరిగి చెల్లింపు: ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి




జనసముద్రం న్యూస్,ఏలూరు సిటీ,జూన్3 వ తేదీ

టిట్కో ఇల్లు రాణి 4272 మంది లబ్ధిదారులు వారు కట్టిన డిడి సొమ్మును లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమని స్థానిక శుభలేఖ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు శాసనసభ్యులు శ్రీ బడేటి రాధాకృష్ణయ్య నగరపాలక సంస్థ మేయర్ శ్రీమతి షేక్ నూర్జహాన్ పెదబాబు లు పాల్గొని వారి చేతుల మీదుగా 7గురు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసి. మిగతా లబ్ధిదారుల ఖాతాల్లో వారి సొమ్మును జమ చేశారు.పేదల కన్నా సొంత ఇల్లు రాకపోయినా ఇంతకాలంగా కట్టిన సొమ్ములు అయిన వస్తాయా రావా అనే ప్రజల ఆలోచనలను దృష్టిలో ఉంచుకొని ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య వారికి సొమ్ములు తిరిగి చెల్లించేలా చేసి వారికి ఊరట నిచ్చారు.సొమ్ములు తిరిగి పొందిన లబ్ధిదారులు ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి కి కృతజ్ఞతలు తెలియచేశారు.

# ఆలు పెరగని భగీరధుడు నాగార్జున రావు

**- ఎంతోమందికి మార్గదర్శి, మాంబట్టు సెజ్ లో ఒక దిక్సూచి**
**- సేవా దృక్పథం కలిగిన మానవతావాది, చుట్టుపక్కల గ్రామాలలో చేసిన సేవ ఎంతో?**





నెల్లూరు, జూన్ 3, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మచిలీపట్నం నుంచి కార్మికుడిలా వచ్చి కర్షకుడిలా మారిన వైనం,1989 లో ఉమ్మడి నెల్లూరు జిల్లాతడ మండలం మాంబట్టు సెజ్ లో మూత పడుతున్న కంపెనీని కొని కార్మికుడిలా వచ్చి తన ఆలోచన నైపుణ్యంతో 2007 లో భారత్ సర్క్యూట్ కంపెనీతో మొదలుపెట్టి అంచలంచలుగా ఎదుగుతూ అనేకమంది కార్మికులకు దారి చూపించిన మహోన్నత వ్యక్తి నాగార్జున రావు.

కృషితో ఏదైనా సాధించవచ్చని పట్టుదల కలిగిన వ్యక్తి నాగార్జున రావు. పదిమందికి ఉపాధి కల్పించాలన్న తన కలను సహకారం చేసుకొని,ఇద్దర మిత్రుల ఆర్థిక సహాయంతో 5 కోట్ల పెట్టుబడితో సర్క్యూట్ బోర్డుల తయారీ కంపెనీ మొదలుపెట్టారు.150 మందికి ఉపాధి కల్పించి అనేకమందికి ఆదర్శంగా నిలిచారు. గతంలో నాగార్జున రావు ఇదే కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తూ మూతపడుతున్న అదే కంపెనీ తిరిగి కొని యజమాని స్థానానికి చేరుకున్నాడు.

కృష్ణాజిల్లా మచిలీపట్నంలో పుట్టి పెరిగి ఎలక్ట్రికల్ డిప్లమో చేశారు. నేటి ఈ స్పీడ్ ప్రపంచానికి సర్క్యూట్ బోర్డులు అవసరం ఎంతైనా ఉందని గుర్తేరిగి ఈ రంగాన్ని ఎంచుకొని అభివృద్ధి పథంలో దూసుకుపోయాడు. అమెరికన్ యూనివర్సిటీ ద్వారా చెన్నై లో డాక్టరేట్ తీసుకొని, ఇంటలిజెంట్ ఇండస్ట్రియల్ లిస్ట్ ద్వారా ఊటీలో అవార్డు తీసుకొని ఎంతోమందికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్న వ్యక్తి టి నాగార్జున రావు.

సేవా దృక్పథం కలిగిన మహోన్నత వ్యక్తి నాగార్జున రావు మాంబట్టు సెజ్ లో కంపెనీ మొదలు పెట్టినప్పుడు నుండి చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ స్కూళ్లకు, స్కూల్లలో చదివే పిల్లలకు ఆర్థిక సహాయం చేస్తూ, కార్మికుల కుటుంబాలలో ఏ చిన్న సమస్య ఉన్న ఆర్థికంగా సహాయం చేసే వ్యక్తి నాగార్జున రావు. చదువుకొని ఖాళీగా ఉన్న ఎంతోమంది నిరుద్యోగులకు సపోర్ట్ గా ఉంటూ భరోసా ఇచ్చిన వ్యక్తి నాగార్జున రావు.

# రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు.



నెల్లూరు, జూన్ 3, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిగార్ల168 అభివృద్ధి పనులు ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగింది.

ఇందులో భాగంగా 51 లక్షల వ్యయంతో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 33వ డివిజన్ నందు డివిజన్ కార్పొరేటర్ కరణం మంజుల హజరత్ నాయుడురోడ్లు డ్రైన్లు కలవట్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు డివిజన్ నందు డివిజన్ టిడిపి అధ్యక్షులు కరణం హజరత్ నాయుడు వెంగళరావునగర్ నందు జరుగుతున్న టువంటి అభివృద్ధి పనుల్లో భాగంగా డ్రైన్లు వేయడం జరుగుతుంది.

ఈ యొక్క పనులను దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది.

అక్కడున్నటువంటి స్థానికులు ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇన్ని అభివృద్ధి పనులు జరగడం చాలా సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తపరుస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

అదేవిధంగా వెంగళరావు నగర్ ట్రాన్స్ఫార్మర్ సంబంధించి గత పది రోజులుగా కరెంటు పోవడం జరుగుతుంది. ఈ యొక్క సమస్యను ఎలక్ట్రికల్ సిబ్బందితో పర్యవేక్షించి ఈరోజు డివిజన్ టిడిపి అధ్యక్షులు కరణం హజరత్ నాయుడు దగ్గరుండి ట్రాన్స్ఫార్మర్ సంబంధించి కావాల్సిన ఎక్విప్మెంట్ ను ఎలక్ట్రికల్ సిబ్బంది ద్వారా తెప్పించి ఆ ట్రాన్స్ఫార్మర్ను బాగు చేయించడం జరిగింది.

డివిజన్ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో సమస్యలు చెప్పిన వెంటనే పరిష్కరించుకుంటూ డివిజన్ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు పోవడం జరుగుతుంది.

# హద్దులు దాటి మాట్లాడితే సమాధానం గట్టిగానే ఉంటుంది : యార్లగడ్డ

**- ఎంపీ కావాలనే ఆశతో పేర్ని నాని అవాకులు చవాకులు పేలుతున్నారు : యార్లగడ్డ**
**- నేనెప్పుడు అక్రమ కేసులు పెట్టలేదు : యార్లగడ్డ**
**- పేర్ని నాని మాటతీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉంది**
**- తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని పేర్ని నాని అగౌరవపరుస్తున్నారు**
**- దివాళా తీసింది నేను కాదు.. బియ్యం కుంభకోణం చేసింది నువ్వు**
**- 2014కు ముందు డ్రామాలు ఆడి కార్యకర్తలతో ధర్నాలు చేయించింది నువ్వు కదా..?**
**- మంత్రిగా ఉన్నా బందరును అభివృద్ధి చేయలేకపోయావు**
**- గన్నవరం హెచ్సిఎల్ సీఎస్ఆర్ నిధులను బందరు కోసం వినియోగించుకున్నది వాస్తవం కాదా?**
**- కాంగ్రెస్ టికెట్ రాక బీఎస్పీ టికెట్ కోసం ఢిల్లీలో తిరిగింది నిజం కాదా?**
**- గన్నవరం, గుడివాడ ఫలితాల కోసం ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఎదురుచూశారు**
**- అభ్యర్థులు మారుతారంటూ ప్రచారం చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం**
**- అభ్యర్థులను మారుస్తారని చంద్రబాబు, లోకేష్ నీకు చెప్పారా?**





గన్నవరం జన సముద్రం న్యూస్

కృష్ణా జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పేర్ని నాని మర్యాదగా మాట్లాడితే మర్యాద దక్కుతుందని, అమర్యాదగా ప్రవర్తిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హెచ్చరించారు.

బుధవారం విజయవాడలో ఆయన మాట్లాడుతూ పేర్ని నాని తన స్థాయిని మరిచి జుగుప్సాకరమైన భాషలో మాట్లాడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని చెప్పిన నాని, మళ్లీ ఎంపీ కావాలనే ఆశతో అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు.

గతంలో గన్నవరంలో తాను అక్రమ కేసులు పెడుతున్నానంటూ పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, తెలుగుదేశం పార్టీ కార్యాలయం తగలబెట్టిన సమయంలో తాను ఏ పార్టీలో ఉన్నానో నాని గుర్తు తెచ్చుకోవాలని, తానెప్పుడూ అక్రమ కేసులు పెట్టలేదని స్పష్టం చేశారు. పేర్ని నాని మాట్లాడే మాటతీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని నాని అగౌరవపరుస్తున్నారని, ఆయన తండ్రి బ్రతికి ఉంటే ఇలాంటి భాషను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేవారు కాదని పేర్కొన్నారు. తాను వందల కోట్లు పన్నులు చెల్లించే స్థాయిలో ఉన్నానని, దివాళా తీసింది ఎవరో మై నేత (మైనెటా) వెబ్‌సైట్‌లో ఆస్తుల వివరాలు పరిశీలిస్తే అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. దివాళా తీసింది తాను కాదని, బియ్యం కుంభకోణం చేసి దోచుకున్నది నువ్వేనంటూ పేర్ని నానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014 ఎన్నికలకు ముందు తన వద్ద డబ్బులు లేవని, ఇల్లు తాకట్టులో ఉందంటూ డ్రామాలు ఆడి కార్యకర్తలతో ధర్నాలు చేయించిన చరిత్ర నానిదే కాదా అని ప్రశ్నించారు. బ్రిటిష్ కాలం నాటి పురాతన మున్సిపాలిటీ అయిన బందరును మంత్రిగా పని చేసినా అభివృద్ధి చేయలేకపోయారని విమర్శించారు. గన్నవరంలోని హెచ్‌సీఎల్ నుంచి వచ్చిన సీఎస్ఆర్ నిధులను బందరు కోసం వినియోగించుకున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 1994లో కాంగ్రెస్ టికెట్ రాకపోవడంతో బీఎస్పీ టికెట్ కోసం ఢిల్లీలో తిరిగిన విషయం నిజం కాదా అని నిలదీశారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఆయన సతీమణిపై పేర్ని నాని చేసిన వ్యాఖ్యల వీడియోలు ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయని గుర్తు చేశారు. తాను ఎప్పుడూ వ్యక్తిగత విమర్శలకు తావివ్వలేదని, చంద్రబాబు నాయుడు సతీమణిని విమర్శించినా, జగన్ సతీమణిని విమర్శించినా ఖండించానని, అదే తన సంస్కారమని పేర్కొన్నారు. గన్నవరం, గుడివాడ నియోజకవర్గాల గెలుపు కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు ఆసక్తిగా ఎదురు చూశారని అన్నారు. అక్కడ అభ్యర్థులు మారుతారంటూ ప్రచారం చేయడం పేర్ని నాని దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. అక్కడ అభ్యర్థులను మారుస్తారని నీకేమైనా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ చెప్పారా అంటూ ఘాటుగా ప్రశ్నించారు. దోచుకున్న అవినీతి సొమ్మును నాని జాగ్రత్తగా దాచుకోవాలని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్‌ను విమర్శిస్తే తన స్థాయి పెరుగుతుందని నాని భావిస్తున్నారని, కానీ ఆయన మాట్లాడుతున్న తీరు ఒక బ్రోకర్‌లా ఉందని ఘాటుగా విమర్శించారు.

# మెడికల్ కళాశాల వద్ద ఫుట్ వే లేదా అండర్ పాస్ నిర్మించాలని: సీపీఎం డిమాండ్





గన్నవరం:జూన్:3 జనసముద్రం న్యూస్

గన్నవరంమండలంచిన్న ఆవుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాల (ఆస్పత్రి) వద్ద జాతీయ రహదారిపై ఫుట్ వే లేదా అండర్ పాస్ నిర్మించాలని సీపీఎం గన్నవరం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సంతకాల సేకరణ చేపట్టింది.

ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, స్థానికులతోపాటు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పేద రోగులు జాతీయ రహదారి దాటే క్రమంలో పలువురు ప్రమాదాలకు గురై మరణించారని, వాటి నివారణకు తక్షణమే ఫుట్ వే లేదా అండర్ పాస్ నిర్మించాలని డిమాండ్ చేశారు.

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, వైద్య కళాశాల వల్ల అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వచ్చిందని, వేలాది కార్మికులు ఉపాధి పొందుతున్నారని, అయినా రోడ్డు దాటే సమయంలో రోగులు, కార్మికుల, ఉద్యోగులు ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, కళ్ళం రాంబాబు, కైలే ఏసుదాసు, బెజవాడ తాతబ్బాయి, తెంపల్లి మాజీ సర్పంచ్ గొంగటి వీర్రాజు, స్థానిక నాయకులు మాదిరెడ్డి చిన్న, మిరప నాగేశ్వరరావు, బాబావలి తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుల ఆదాయాభివృద్ధే లక్ష్యంగా పశు కేంద్రీకృత పునరుత్పత్తి నిర్వహణ విధానం అమలు

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎమ్మెల్యే కురుగొండ్




**నెల్లూరు, జూన్ 3, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

వెంకటగిరి నియోజకవర్గం కలువాయి మండలం కుల్లూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన పల్లె వీక్షణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన పశు రైతుల అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, వెంకటగిరి ఎమ్మెల్యే రామకృష్ణ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాడి రైతుల ఆదాయాన్ని పెంచడం, పశువుల ఉత్పాదకతను మెరుగుపరచడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పశు కేంద్రీకృత పునరుత్పత్తి నిర్వహణ విధానం ను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ విధానం ద్వారా పశువులకు శాస్త్రీయ పద్ధతుల్లో సేవలు అందించి, మెరుగైన పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడం, పాల ఉత్పత్తి పెంచడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశుసంవర్ధక రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని కలెక్టర్ సూచించారు.

తొలుత దూడల అందాల పోటీలను కలెక్టర్, ఎమ్మెల్యే తిలకించారు. అందమైన దూడలు గల యజమానులకు బహుమతులను అందజేశారు. పాడి రైతులకు పశు దాణాను అందించారు.

ఈ కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ జేడి రమేష్ నాయక్, డీడీలు సోమయ్య, నాగమణి, శ్రీనివాసులు, పశు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏలూరు నగరంలో అద్వానస్థితిలో రహదారి




**జనసముద్రం న్యూస్,ఏలూరు సిటీ,జూన్ 3వ తేదీ**

ఏలూరు నగరంలోని స్థానిక మెయిన్ బజారు పెద్దవంతెన వద్ద నిత్యం వందల వాహనాలు,అనేక గ్రామాల నుంచి వాణిజ్య పనుల కోసం వచ్చే ప్రజలు ,నిత్యం ఏలూరు నుంచి భీమవరం వెళ్లే బస్సులు,లారీలు తిరిగే రోడ్డు పూర్తిగా పాడయి గోతులు ఏర్పడి ఉండటంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నా ఏలూరు కార్పొరేషన్ కార్యాలయం కూతవేటు దూరంలో ఉన్న అధికారుల దృష్టి రోడ్ల మీద పడకపోవటం ఎంతో బాధకారం అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అలాగే స్థానిక పాండురంగ థియేటర్ వద్ద రోడ్డు పాడయి గోతులు పడటంతో బస్సులు ఎత్తు ఎక్కలేని స్థితిలో ఆగిపోతున్నాయని ఆ గోతులు తాత్కకంగా పూడ్చిన్న మరల తిరిగి పాడయి ప్రజలకు తీవ్ర అసహనానికి గురి చేస్తున్నాయని .ఇప్పటికైనా ఏలూరు శాసన సభ్యులు అధికారులను అదేశించి రోడ్డు మీద దృష్టి సారించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం విద్యార్థుల నమోదు లక్ష్యం

## తల్లిదండ్రుల్లో అవగాహన కల్పిస్తాం: సర్పంచ్ రవీందర్ గౌడ్


**ఎల్కతుర్తి, జూన్ 03 (జనసముద్రం):**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి వయస్సు కలిగిన ప్రతి చిన్నారిని పాఠశాలలో చేర్పించాలనే లక్ష్యంతో బావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావుడ్య మనోహర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సౌకర్యాల గురించి వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ విద్యతో పాటు ఆధునిక బోధన అందిస్తున్నామని తెలిపారు.గ్రామంలోని బడి వయస్సు పిల్లలందరినీ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.గ్రామ సర్పంచ్ బత్తిని రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా అవగాహన




కల్పిస్తామని తెలిపారు. గ్రామంలోని ప్రతి చిన్నారికి విద్య అందేలా ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు. ఈ గ్రామసభలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీకార్యదర్శి,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరయ్య చారి, ఉపాధ్యాయులు శ్రీధర్, అనిత, ముకుంద్ రెడ్డి, సుధాకర్, మోహన్ రావు, సునీత తదితరులు హాజరయ్యారు.గ్రామంలోని బడి వయస్సు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించి 100 శాతం నమోదు సాధించేందుకు కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# సూరారం గ్రామంలో కోదండరామాలయ నిర్మాణానికి విరాళం అందజేత డాక్టర్ విజయపాల్ రెడ్డి రూ.50 వేల విరాళం



**ఎల్కతుర్తి, జూన్ 3:(జనసముద్రం)**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ కోదండరామాలయానికి హైదరాబాదులోని ఏఎస్ నగర్ నివాసి డాక్టర్ సిహెచ్ విజయపాల్ రెడ్డి రూ.50,000ల విరాళాన్ని అందజేశారు.తంగెడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, డాక్టర్ తంగెడ ప్రేమానందరావు క్లాస్‌మేట్ అయిన సిహెచ్ విజయపాల్ రెడ్డి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ.50 వేల చెక్కును అందించారు.

ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, భక్తులు మరియు గ్రామస్థులు విజయపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఇలాంటి దాతల సహకారంతో శ్రీ కోదండరామాలయ నిర్మాణం త్వరితగతిన పూర్తవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో కూడా మరెందరో దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. విజయపాల్ రెడ్డి చేసిన సేవను అభినందిస్తూ ఆలయ భక్తులు, గ్రామ పెద్దలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే సహకారంతో.. విద్యుత్ సమస్యను పరిష్కరించిన దొడ్డా చంద్రశేఖర్

**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, జూన్ 3 ;**

మాచర్ల పట్టణంలోని 25వ వార్డు లో కరెంట్ సౌకర్యం లేక ప్రజలు చాలా రోజుల నుండి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ సమస్యను ఆ వార్డు ప్రజలు అధికారులు దృష్టికి తీసుకువెళ్ళగా, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సహకారంతో నూతన కరెంట్ స్తంభాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. స్తంభం ఏర్పాటు కావడంతో ఆ ప్రాంత ప్రజల విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. దీంతో స్థానికులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమస్య



పరిష్కారం లో 25వ వార్డు ఇంచార్జి దొడ్డా చంద్రశేఖర్ అలియాస్ చందు కీలకపాత్ర పోషించి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశారు.

# వంట ఏజెన్సీ హెల్పర్లకు శిక్షణ

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 3:**

ఒంటిమిట్ట మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం లో పనిచేయుచున్న వంట ఏజెన్సీ మరియు హెల్పర్లకు శిక్షణ మరియు వంటల పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒంటిమిట్ట వేదికగా బుధవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి వీరశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వము అత్యంత చొరవతో పౌష్టికాహార భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్నదని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉన్నప్పుడే విద్యను చక్కగా అభ్యసిస్తారని అన్నారు.

గత 25 సంవత్సరాలుగా పాఠశాలలలో వంట విధులను నిర్వహిస్తున్నామని, మమ్ములను ఇప్పుడు తీసివేస్తే మేము ఏమి చేయాలని ప్రశ్నించారు. వారు లేవనెత్తిన ప్రశ్నలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు




వెళ్తామని మండల విద్యాశాఖ అధికారి వారికి సమాధానం తెలియజేశారు. అనంత వంట ఏజెన్సీ మరియు సహాయకులకు నిర్వహించిన వంటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం నిర్వహించారు. ఎంపీపీ ఎస్ కొండమాచపల్లి ప్రథమ స్థానంలోనూ, జడ్పీహెచ్ఎస్ మండపంపల్లి ద్వితీయ స్థానంలోనూ, జడ్పీహెచ్ఎస్ కొత్త మాధవరం తృతీయ స్థానంలోనూ, జడ్పీహెచ్ఎస్ చెంతరాజు



పల్లి చతుర్థ స్థానంలోనూ నిలిచినట్లు వారు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన సిబ్బంది యూనియన్ సెక్రటరీ చాంద్ భాష, మండల పరిధిలోని వంట ఏజెన్సీ మరియు సహాయకులు పాల్గొన్నారు.

# చెరువుల లీజులతో మత్స్యకారులకు నష్టం: పోలు కోటేశ్వర్ ముదిరాజ్

- **డీలర్లు, కాంట్రాక్టర్లకే లాభాలు: పోలు కోటేశ్వర్ ముదిరాజ్**
- **నాణ్యతలేని చేప పిల్లలతో సహకార సంఘాలకు నష్టం**
- **చేప పిల్లల పంపిణీలో జాప్యంపై ఆవేదన**
- **మత్స్యకార సంఘాలకు నేరుగా నిధులు ఇవ్వాలి**
- **దళారుల ప్రమేయాన్ని అరికట్టాలి: మత్స్యకారుల డిమాండ్**
- **మత్స్యకార కుటుంబాల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి**
- **చెరువుల లీజు విధానంపై మత్స్యకారుల అసంతృప్తి**
- **కేశవపూర్ మత్స్య సహకార సంఘం ఆందోళన**

**ఎల్కతుర్తి, జూన్ 03 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లాలోని చెరువులను లీజుకు ఇవ్వడం వల్ల మత్స్యకార కుటుంబాల ఉపాధి దెబ్బతింటోందని కేశవపూర్ గ్రామ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పోలు కోటేశ్వర్ ముదిరాజ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ



చెరువుల లీజుల ద్వారా డీలర్లు, కాంట్రాక్టర్లు మాత్రమే లాభపడుతున్నారని ఆరోపించారు.ప్రభుత్వ ఆధీనంలోని చెరువులను లీజుకు ఇవ్వడం వల్ల సంప్రదాయంగా చేపల వేటపై ఆధారపడిన కుటుంబాలుఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టే చేప పిల్లల పంపిణీ కార్యక్రమం సకాలంలో జరగకపోవడంతో పాటు సరఫరా చేస్తున్న చేప పిల్లల నాణ్యత కూడా సరిగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.చేప పిల్లల సరఫరాలో జరుగుతున్న జాప్యం కారణంగా వాటి పెరుగుదల ప్రభావితమవుతోందని, ఫలితంగా మత్స్యకార సహకార సంఘాలకు నష్టం కలుగుతోందని తెలిపారు.చెరువుల విస్తీర్ణం ఆధారంగా చేప పిల్లలను పంపిణీ చేయడం బదులుగా సంబంధిత నిధులను నేరుగా మత్స్యకార సహకార సంఘాలకు అందజేస్తే సంఘాలు అవసరమైన నాణ్యమైన చేప పిల్లలను సకాలంలో కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుందని సూచించారు.

ప్రస్తుతం చేప పిల్లల సరఫరాలో బ్రోకర్లు, దళారులు అధికంగా లాభపడుతున్నారని, నాణ్యత లేని చేప పిల్లల వల్ల సహకార సంఘాలకు తీవ్ర నష్టం జరుగుతోందని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి దళారుల ప్రమేయాన్ని అరికట్టి మత్స్యకార సహకార సంఘాలకు నేరుగా ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మత్స్యకార కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని సహకార సంఘాలను ఆదుకోవాలని పోలు కోటేశ్వర్ ముదిరాజ్ కోరారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా.. ఎమ్మెల్యే మద్దిపాటి కృషితో లబ్ధిదారులకు ఆర్థిక సాయం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 3 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోంది. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ప్రత్యేక చొరవతో ద్వారకా తిరుమల గ్రామానికి చెందిన చింతా దుర్గారావుకు రూ. 40,076లు, కోలా దేవికి రూ. 61,982ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక కూటమి నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.... ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు నిరంతర కృషితో గోపాలపురం నియోజకవర్గానికి ఇప్పటివరకు రూ. 10 కోట్ల మేర ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. పేదల కష్టాలను గుర్తించి, వారికి తక్షణ ఆర్థిక సాయం అందేలా ఎమ్మెల్యే చేస్తున్న కృషి పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని వారు




అభిప్రాయపడ్డారు.

**ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు**

పేదలకు ఇంతటి సాయం అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లతో పాటు, నియోజకవర్గ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుకి లబ్ధిదారులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషు, జనసేన గ్రామ అధ్యక్షులు కోట అంజి బాబు, బీజేపీ గ్రామ అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు, క్లస్టర్ ఇంచార్జ్ గోరంట్ల చంద్రశేఖర్, ద్వారకా తిరుమల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళు రావు, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు మహంకాళి గంగాధర్ రావు, ఊర్ల శీను మండల అనుబంధ సంఘాల ప్రతినిధులు ,పలువురు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో యువత కీలక భాగ్యస్వామ్యం కావాలి : సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జూన్ 3 ;**

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్రస్థాయి, యువజన, విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు కోటప్పకొండ లోని షిరిడి సాయి కళ్యాణ మండపంలో జూన్ 1 నుండి 4వ తేదీ వరకు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ.. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టి 12 సంవత్సరాలు నిండిన ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా దేశ ప్రజలను మోసం చేశారని నిరుద్యోగ యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కనీసం 10 లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. మతం పేరుతో దేశాన్ని రెండు ముక్కలుగా చేస్తున్నారని భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న భారతదేశంలో మతం పేరుతో ప్రజలని విభజిస్తున్నారని, దేశంలో ఉన్న సహజ వనరులు, సంపద అంతా కూడా కార్పొరేట్ కంపెనీలు అయిన ఆదాని, అంబానీ లకు దోచి పెడుతున్నారని వారన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను గుర్తించి పోరాటాలు చేయాలని మరియు దేశ,రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో లక్షలు కోట్లు రూపాయలు అప్పులు తెచ్చి ఖర్చు పెడుతున్నారు అని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు కూడా ఎన్నికలలో అనేక హామీలు ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చలేదని ముఖ్యంగా నిరుద్యోగం






రాష్ట్రంలో తాండవిస్తున్నదని, కోట్లు వస్తున్నాయనీ, కంపెనీలో వస్తున్నాయని ప్రజలను మబి పెట్టడమే తప్ప ఆయన వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టారు. ఎన్నికల హామీ నిరుద్యోగ భృతి ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఈ పరిస్థితుల్లో యువత ఉద్యమించక తప్పదని, మంచి కార్యాచరణ రూపొందించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్,నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, మద్దుల వెంకట కోటయ్య, వై చెంచయ్య, సీజే ప్రతాప్, మాజీ జాతీయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సంతోష్, యుగంధర్, చాక్‌ఖీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ సుభాని, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బాబి, నాగరాముడు, శ్రీనివాస్, శ్రీనివాసులు, ప్రభాకర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు, షేక్ హుస్సేన్,కాసా రాంబాబు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చంద్ర నాయక్, పెంచలయ్య, పిచ్చయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి బాబురావు, బుదాల శ్రీనివాసరావు, మందపాటి రమణారెడ్డి, కొమ్మిర వెంకటరావు, చెరుకుపల్లి నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన రామరాజు

- కార్యకర్తలు రైతులతో కలిసి పల్లె పర్యటన
- పూడిపోయిన మురుగు కాలవలు గుర్తింపు
- ప్రక్షాళన దిశగా అడుగులు





**నరసాపురం జూన్ 3 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనంజయ్**

నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు నరసాపురం మండలంలోని చిట్టవరం, గొంది, కొత్త నవరాసపురం, పాత నవరాసపురం గ్రామాలలో మురుగు నీటి పారుదల కోసం ఏర్పాటు చేసిన డ్రైన్ (సూయిస్) పరిస్థితిని రైతులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. డ్రైన్ ప్రారంభం నుండి చివరి వరకు మొత్తం మార్గాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, డ్రైనేజీ సమస్యల వల్ల వ్యవసాయ భూములకు కలుగుతున్న ఇబ్బందులను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత ప్రభుత్వ అధికారులతో చర్చించి తగిన చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, డ్రైన్ వ్యవస్థను మెరుగుపరచి మురుగు నీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. రైతులు వివరించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కల్పించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, నీటి సంఘం అధ్యక్షులు పెదపాటి శాంతరాజు, నీటి సంఘం డైరెక్టర్ సత్యనారాయణ, యర్రంశెట్టి నాగేశ్వర రావు, ప్రభుదాశు, కుడిపూడి పార్థసారథి, గ్రంధి సుబ్బారావు, కోళ్ళ వేణు, సన్నమండ సత్యానందం, కుడిపూడి భానుమూర్తి, స్థానిక రైతులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వొచ్చింది బోటా బోటి రైల్వే జోన్

- దానికి ఏదో సాధించి నట్టుగా గొప్పలు చెప్పుకుంటున్న కూటమి నాయకులు
- కాల గర్భంలో కలిసిపోయినా అతి పురాతన వాల్తేర్ డివిజన్




**జనసముద్రం న్యూస్,జ్ఞానాపురం,విశాఖపట్నం,**

విశాఖ కేంద్రం గా ఏర్పడిన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ పై ప్రజలు భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు,,తల్లి లాంటి అతి పురాతనమైన రైల్వే డివిజన్ చంపి పిల్లలాంటి సౌత్ కోస్ట్ రైల్వే నీ ఏర్పాటు చేశారని చెబుతున్నారు,,ఎలాంటి ఆదాయ వనరులు లేని గుంతకల్లు విజయవాడ డివిజన్లు లను కలిపి జోన్ ను ఏర్పాటు చేశారని చెబుతున్నారు,,తల్లి లాంటి వాల్తేర్ డివిజన్ లోని ప్రాంతాలను ఇనుప ఖనిజం రవాణాలోనూ టూరిజం అధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టే కే కే లైన్ ను ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ కు కొత్తగా ఏర్పడుతున్న రాయగడ డివిజన్ కు అర్పనం చేశారని ఇదంతా ఇక్కడ ఉన్న చేతకాని అధికార పార్టీ ప్రజాప్రతినిధుల వలన జరిగిందని పలువురు ప్రజలు రైల్వే ఉద్యోగులు నిష్టూరాలు ఎస్తున్నారు,,గతంలో 2014 నుంచి 2019వరకు అప్పటి విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబు గారు వాల్తేర్ డివిజన్ తో కూడిన రైల్వే జోన్ కోసం డిమాండ్ చేశారని అలాగే ఆ తరువత 2019నుంచి 2024మధ్య కాలంలో అప్పటి ఎంపీ ఎమ్ వి వి సత్యనారాయణ కూడా కే కే లైన్ తో కూడిన రైల్వే జోన్ కోసం పార్లమెంట్ చర్చల్లో డిమాండ్ చేయడం జరిగిందని చెబుతున్నారు,,కానీ ఇప్పుడా పరిస్థితి లేదని చెబుతున్నారు,,వాల్తేర్ డివిజన్ తో కూడిన రైల్వే జోన్ ను డిమాండ్ చేసి సాధించుకోవడానికి కావలసిన ఎంపీల సంఖ్య బలం ఉండి కూడా సాధించుకోలేక పోవడం నిజంగా కూటమి పార్టీల ప్రజా ప్రతినిధుల చేతకానీ తనానికి నిదర్శనం అని పలువురు ప్రజలు చెబుతున్నారు,, పురాతనమ్మెగా ఉన్న వాల్తేర్ డివిజన్ పేరును తొలిగించి కొత్తగా విశాఖ రైల్వే డివిజన్ గా కొనసాగించడం కూడా తమకు ఆమోదం గా లేదని పలువురు రైల్వే ఉద్యోగులు చెబుతున్నారు,,తల్లి నీ చంపి పిల్లని తీసిన చందంగా ఉందని చెబుతున్నారు,, కే కే లైన్ వలన ఇనుప ఖనిజం రవాణా వలన టూరిజం వలన అటవీ ఉత్పత్తుల వలన డివిజన్ కు అధిక ఆదాయం వచ్చేదని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని మొత్తం కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు,, గుంతకల్లు విజయవాడ డివిజన్లు ను కలిపిన కేవలం వ్యవసాయ ఉత్పత్తుల రవాణా పైన ప్రయాణికుల రవానా పైన మాత్రమే ఆధారపడాల్సిన పరిస్థిథీ ఏర్పడిందని చెబుతున్నారు,

,రైల్వే విషయంలో నీ జిల్లా లా పునర్వ్యవస్థీకరణ విషయంలోనూ విశాఖకు తీవ్ర అన్యాయం జరుగుతుందని చెబుతున్నారు,,, ఇది వరకు వాల్తేర్ డివిజన్ తెలుగు ఒరిస్సా బెంగాలీ క్రీడాకారులు తో బలంగా ఉండేదని వివిధ క్రీడంసాలలో ప్రథమ స్థానంలో ఉండేదని కానీ ఇప్పుడా పరిస్థితి ఉండక పోవొచ్చని పలువురు రైల్వే క్రీడాకారులు చెబుతున్నారు,,ఉభయ గోదావరి కృష్ణ గుంటూరు జిల్లా లకు చెందిన యువత ఉత్తరాంధ్ర ఒరిస్సా బెంగాల్(ఫుట్ బాల్) యువతతో పోల్చి చూస్తే వారు అంత క్రీడా ప్రియులు కారాని దీని ఫలితంగా ఇప్పుడు ఏర్పడిన రైల్వే జోన్ క్రీడలలో కూడా వెనుకబడే పరిస్థితి ఉందని పలువురు క్రీడాకారులు చెబుతున్నారు,, ఇప్పటికైన కూటమి పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందినా ప్రజాప్రతినిధులు చట్టా సభల్లో పోరాటాలు చేసి వాల్తేర్ డివిజన్ తో కూడిన రైల్వే జోన్ ను సాధించేలా చర్యలు చేపట్టాలని పలువురు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,,అలాగే ఎప్పటినుంచో పెండింగ్ లో ఉన్న బల్బ్ లైన్ ఏర్పాటును కూడా ఒక సారి పరిశీలించాలనీ కోరుతున్నారు,,బల్బ్ లైన్ ఏర్పాటు వలన మొత్తం దువ్వాడ వైపుగా తరలి పోయే రైళ్ళనీ విశాఖ రైల్వే స్టేషన్ మీదుగా ప్రయాణిస్తయాని లేని పక్షంలో ముందు ముందు రోజుల్లో లైన్ల రద్దీ ముసుగులో విశాఖ రైల్వే స్టేషన్ ఒక ప్రాధాన్యం లేని రైల్వే స్టేషన్ గా మిగిలిపోయే ప్రమాదం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు,,,

# రెండవ రోజు కుందుర్పమ్మ తల్లికి జ్యోతుల ప్రదక్షిణ.

- -కన్నుల పండువగా... కుందుర్పమ్మ జాతర.
- -కుందుర్పిలో వెల్లు వెరిసిన ఆధ్యాత్మికం.
- -వేలాది సంఖ్యలో మహిళలచే అమ్మకు జ్యోతుల ప్రదర్శన.
- -కుందుర్పమ్మ దర్శనంకు ఆలయాలు కిక్కరిసిన భక్తజనులు.
- -అమ్మవారికి మొక్కులు చెల్లించిన భక్తుదులు.
- -భక్తిశ్రద్ధలతో నియమ నిష్టితో కొనసాగిన జాతర.
- -అమ్మవారికి 15 తులాలు వెండి నాగభరణంను భక్తులు బహుకరణ.
- -పోలీసులు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు..





**కుందుర్పి జూన్03 జనసముద్రం న్యూస్:.**

మండల కేంద్రమైన కుందుర్పిలో శ్రీ కుందుర్పమ్మ జాతర మహోత్సవాలు విశేష భక్తజనుల మధ్యన కన్నుల పండువగా వాతావరణంలో జరిగింది.

మంగళ వారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక శ్రీ కుందుర్పమ్మ జాతర మహోత్సవాలును ప్రతి ఐదు ఏళ్లకు ఒకసారి నిర్వహించడం అన్వాయితీగా వస్తోంది. తద్వారా ఈ జాతర మహోత్సవాలులో భాగంగా రెండో రోజు వేలాది సంఖ్యలో గ్రామ మహిళల ఆధ్వర్యంలో జ్యోతులను సుందరంగా అలంకరించారు. ఈ క్రమంలోనే వుద్రాలు మోదుతో గ్రామ పురవీధుల గుండా కుందుర్పమ్మ, కనకదుర్గమ్మ ఆలయాల వరకు ర్యాలీ ప్రదర్శన కొనసాగింది . అమ్మవారికి అర్చకులు ఆధ్వర్యంలో విశేష పూజ కార్యక్రమాలు చేపట్టారు. అమ్మవారికి జ్యోతులను ఆలయం చుట్టూ మూడు ప్రదక్షణలును మహిళలు చేసి అమ్మవారికి సమర్పించారు. తొలత కుందుర్పమ్మకు వివిధ రకాల పూలమాలలతో ఓంబాళి, నిమ్మకాయలతో శోభయ మానంగా అలంకరించారు. అమ్మవారి ఆలయం ఎదుట చేపట్టిన పుష్పాలంకరణ చూపరులును విశేషంగా ఆకట్టుకుంది. గ్రామ దేవత కుందుర్పమ్మ,కనకదుర్గమ్మ దేవతలును దర్శించు కోవడానికి రెండు ఆలయాలు భక్తి జనులతో కిక్కిరిసిపోయాయి. ఆలయంలో సుందరంగా కొలువుదీరిన కుందుర్పమ్మను భక్తాదులు మహిళలు భక్తిశ్రద్ధలతో నియమ నిష్టితో మొక్కుకొని ,తమ మొక్కులు చెల్లించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. తద్వారా కుందుర్పి గ్రామం అంతా ఎటుచూసినా భక్తి జనంతో కిక్కిరిసిపోవడం ఆలయం వద్ద భక్తుల కిటికీటతో నిండిపోవడంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లి విరిసింది. అంతకుముందు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటలవరకు పలు వితతులు వారిగా మారెమ్మ, ముత్యాలమ్మ,కుందుర్పమ్మ, కనక దుర్గమ్మ ఆలయాలుకు జ్యోతులును సమర్పించారు. కుంద్దుర్పమ్మకు వెండి 15 తులాలు వెండి నాగభరణంను వుద్రాల, రాజశేఖర్ కుటుంబ సభ్యులు కమిటీ సభ్యులుకు అందజేసి భక్తి భావాన్ని చాటుకున్నారు. ఆటో మేట్ హారతి బెల్ మిషన్ ను ఉమామహేశ్వరి సురేంద్ర, అమ్మవారికి అభిషేక కార్యక్రమాలు , నేటి తిప్పేస్వామి కుటుంబ సభ్యులు, వడి బియ్యం ,చీర వస్త్రాలను సుదాలక్ష్మి కుటుంబ సభ్యులు సమర్పించి భక్తి భావాన్ని చాటుకోవడం విశేషం. అమ్మవారు తమ కోరికలను చల్లగా దీవించి మిఆశీస్సులు మాపైన ఎల్లవేళలా చల్లాగా ఉండాలని అనుగ్రహం పొందారు. స్థానిక ఎస్సై జి ,మహేష్ ఆధ్వర్యంలో ఈ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా గట్టి పోలీసు బందోబస్తు చేపట్టారు. తిలకించడానికి భక్తజనులు తండోపతండాలుగా తరలివచ్చారు.

# మజిగ్గ పంపిణీ చేసిన ఏలూరు వైఎస్సార్ సీపీ ఏలూరు ఇంచార్జ్ మామిళ్లపల్లి జయప్రకాష్





**జనసముద్రం న్యూస్,ఏలూరు సిటీ,జూన్ 3వ తేదీ**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు నగర ఐటి విభాగ అధ్యక్షులు కొమ్మొజు ప్రేమ్ కుమార్ గారి ఆధ్వర్యంలో పెద్ద వంతెన వద్ద వేసవికాలం సందర్భంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ను ముఖ్యఅతిథి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇంచార్జీ మామిళ్ళపల్లి జయప్రకాష్ (జెపి) చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.రోడ్డు మీద వెళ్తున్న వాహనదారులకు మజ్జిగ పంపిణి చేసి వేసవితాపాన్ని తగ్గించటం శుభదాయకమని తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ అభిమానులు, పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లి ఆర్టీసీ బస్టాండ్ ను పరిశీలించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 3**

లక్కిరెడ్డిపల్లి బస్టాండ్ చాలా సంవత్సరాల నుండి మూతబడిన విషయం అందరికీ విధితమే ఈ మధ్య నే ప్రభుత్వ నిధులతో తయారై రూపుదిద్దుకున్న లక్కిరెడ్డిపల్లి నూతన ఆర్టీసీ బస్టాండ్ ను పరిశీలించిన నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ , తెలుగు యువత ధర్మారెడ్డి,ఆర్టీసీ డిపార్ట్మెంట్ కు సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# భోజనపు ధోనేశ్వర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రంన్యూస్ జూన్ 3**




లక్కిరెడ్డిపల్లి మండలం పెద్దపల్లి కి చెందిన టిడిపి కార్యకర్త భోజనపు రామకృష్ణ ఆహ్వానం మేరకు వారి కుమారుడు భోజనపు ధోనేశ్వర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించి ,హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్మోహన్

ఈ కార్యక్రమంలో, క్లస్టర్ కన్వీనర్ శంఖారపు జయరాం , మద్దినీవుల సింగిల్ విండో అధ్యక్షుడు బత్తిన దేవేంద్ర రెడ్డి , దండే శ్రీనివాసులు సుబ్బయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వెంకటేశ్వర స్వామి గోపురం నిర్మాణానికి 1,00,116 రూ.లు అందజేత



**జనసముద్రంన్యూస్, పీఏపల్లి మండలం, జూన్ 3;**


నల్గొండ జిల్లా పీఏపల్లి మండలం లోని బాలాజీనగర్ లో నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి గోపురం నిర్మాణానికి గత జాతరలో స్టేజి మీద చెప్పిన మాట ప్రకారం నేడు అనగా 3.6.2026 బుధవారం బాలాజీనగర్ గ్రామస్థుల సమక్షంలో డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి 1,00,116 (ఒక లక్షా నూట పదహారు రూపాయలు) అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను గ్రామ ప్రజలు అభినందించారు.

ఈ కార్యక్రమంలో మెగావత్ రామకృష్ణ నాయక్ , ఆలయం ఛైర్మన్ బిచ్చా నాయక్, గ్రామ సర్పంచ్ కిషన్ నాయక్ మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడి అభివృద్ధి కి భక్తుల సహకారం ఎంతో అవసరమని వారు అన్నారు.

# నాగార్జున సాగర్ కాలువల నిర్వహణ పనులకు రూ.42.19 కోట్లు మంజూరు

**జనసముద్రంన్యూస్, నాగార్జున సాగర్, పల్నాడు జిల్లా, జూన్ 3 ;**

ఏపీ ప్రభుత్వం నాగార్జున సాగర్ కాలువల పరిధిలో 2026-27 సంవత్సరానికి చేపట్టనున్న 578 ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పనులకు రూ. 42.19 కోట్లు పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ నిధులతో నాగార్జున సాగర్ కాలువల పరిధిలో కాలువల బలోపేతం, డీసిల్టింగ్, నీటి నియంత్రణ వ్యవస్థల మెరుగుదల, గేట్లు మరియు షట్టర్ల మరమ్మతులు వంటి పనులు చేపట్టనున్నారు. ఈ పనుల ద్వారా గుంటూరు, పల్నాడు, ప్రకాశం తదితర జిల్లాల పరిధిలోని నాగార్జున సాగర్ కాలువల ద్వారా సాగునీటి సరఫరా మరింత సమర్థవంతంగా జరిగి రైతులకు ప్రయోజనం కలగనుంది.



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Water Resources Department – Nagarjuna Sagar Canals – Administrative Sanction of 578 No.s of Operation and Maintenance works under Nagarjuna Sagar Canals for the Year 2026-27 for an amount of Rs.4218.95 lakhs - Orders - Issued.

WATER RESOURCES (Projects-II) DEPARTMENT

G.O.RT.No. 301 Dated: 03-06-2026
Read:

From the CE (FAC), NSP, Guntur, letter No.CE/NSP/GNT/OT.3/TO/ Estimates/2026-27, dated:17.04.2026.

***

ORDER:-

In the reference read above, the Chief Engineer (Projects) (FAC), Nagarjuna Sagar Project, Guntur has submitted the estimates for accord administrative approval for the proposed 578 No.s of Operation and Maintenance works to be taken up for the year 2026-27 during the ensuring closure period of Nagarjuna Sagar Canals for an amount of Rs.4218.95 lakhs, under the Head of Account 2700-01-101-00-27 -270/272.

2) Government after careful examination, hereby accord administrative sanction for the proposed 578 No.s of Operation and Maintenance works under Nagarjuna Sagar Canals for the year 2026-27 for an amount of Rs.4218.95 lakhs, under the Head of Account 2700-01-101-00-27-270/272, as per the availability of budget under the relevant Head of Account (HOA). The list of works are appended as an Annexure to this order.

3) The Chief Engineer (Projects) (FAC), Nagarjuna Sagar Project, Guntur, is requested to ensure the following before according technical sanction:-

(i) The necessity of proposed items with reference to the inspection notes of the Competent Authority shall be ascertained.
(ii) The seignoraige charges shall be worked out as per G.O Ms No.100, Industries & Commerce (M.II) Department, dt.26.06.2025, as per the Government notified rates from time to time for the minor mineral quantities.
(iii) Provision towards outsourcing lascars included in the estimates. The provision may be re-examined and ascertain the necessity
(iv) The mechanical items shall be got vetted by the Mechanical Wing of the WRD.
(v) Ensure the necessity of the proposed CC works.
(vi) Duplication/repetition of works, if any, shall be avoided.
(vii) As per the revised sand policy of the Govt. from time to time the initial rate for sand shall be adopted.

(PTO)

# రైతులకు సకాలంలో కల్తీలేని విత్తనాలు అందించాలి : నవులూరి శివారెడ్డి విజ్ఞప్తి



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్.

**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, జూన్ 3 ;**

మాచర్ల నియోజకవర్గంలోని రైతులు మరి కొన్ని రోజుల్లో వ్యవసాయ పనులు ప్రారంభించబోతున్న తరుణంలో, వారికి సకాలంలో కల్తీలేని విత్తనాలను అందించాలని, ముఖ్యంగా రెంటచింతల మండలం లో కల్తీ విత్తనాల సరఫరా ఎక్కువగా ఉంటుందని, అక్కడ వ్యవసాయ అధికారుల నిఘా ఉండేలా చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలు రాకుండా చొరవ తీసుకోవాలని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# శిధిలావస్థకు చేరుకున్న కొప్పర్రు మురుగు కాలువ వంతెన

**నరసాపురం జూన్ 03 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం నియోజకవర్గం పరిధిలోని కొప్పార్రు మురుగు కాలువపై ఉన్న వంతెన ద్వారా భీమవరం నరసాపురం ప్రజలకు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న వంతెన ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా మారింది. వంతెన పక్క గోడలు పూర్తిగా దెబ్బతిని కూలిపోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిరోజూ ఈ మార్గంలో వాహనాలు, ఆర్టీసీ బస్సులు పాదచారులు రాకపోకలు సాగిస్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోననే భయాందోళనలు నెలకొన్నాయి. ప్రస్తుతం వంతెనకు రక్షణ గోడలు లేకపోవడంతో ముఖ్యంగా రాత్రి





వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు.


సంబంధిత అధికారులు పలుమార్లు దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి మరమ్మత్తు పనులు చేపట్టలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దెబ్బతిన్న వంతెనను తక్షణమే మరమ్మత్తు చేసి, ప్రజల రాకపోకలకు సురక్షితంగా మార్చాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. ప్రమాదం జరిగాక స్పందించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జిల్లా కేంద్రమైన భీమవరంలో ప్రభుత్వ వైద్యం అందక పేద ప్రజలు అవస్థలు

## పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి

**భీమవరం జూన్ 03 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరంలో పూర్తిస్థాయి ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులో లేకపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర వైద్య సేవలు, నిపుణులైన వైద్యుల కొరత, అవసరమైన వైద్య పరికరాల లేమి కారణంగా రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రెక్కాడితేనే గాని డొక్కాడని పేద ప్రజలకు ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకునే స్తోమత లేనందున ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి లేదా కాకినాడ ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలని అక్కడ వైద్యులు సూచించడం పై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భీమవరం కు జిల్లా కేంద్రం ప్రమోషన్ వచ్చిన భీమవరంలో మాత్రం ఇంకా సిహెచ్ సి వైద్య సేవలు కొనసాగించడంపై పూర్తిస్థాయి ఐసీయూ సేవలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ప్రత్యేక శ్రద్ధ వహించి భీమవరం ప్రభుత్వ ఆసుపత్రి ని జనరల్ ఆస్పత్రి తరహాలో మాడిఫై చేయాలని లేనియెడల కాళీ ప్రదేశంలో స్థల సేకరణ చేసి అక్కడ జనరల్ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని పేద ప్రజలకు పూర్తిస్థాయి ఐసీయూ ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ వివిధ రకాల సేవలు 24 గంటలు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. పెద్ద పట్టణాలకు గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్లాలంటే అంబులెన్స్







ఖర్చులు తో జేబులకు చిల్లు పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని విభాగాల్లో వైద్య సేవలు అందుబాటులో ఉండాలని, అవసరమైన సిబ్బంది నియామకం చేపట్టి ఆధునిక వైద్య సదుపాయాలు ఎమ్మా రై స్కాన్, సిటీ స్కాన్, మొదలగు సదుపాయాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. పేద ప్రజలకు ఉచితంగా, నాణ్యమైన వైద్యం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

జిల్లా కేంద్రంగా ఉన్న భీమవరంలో పూర్తిస్థాయి ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేసి, అన్ని రకాల వైద్య సేవలను ఒకే చోట అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు, సామాజిక సంఘాల ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ ధారా కవిత

**ఎల్కతుర్తి, జూన్ 3:(జనసముద్రం)**

హన్మకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్‌ను డీసీపీ ధారా కవిత బుధవారం సందర్శించి పోలీస్ స్టేషన్ పనితీరును సమగ్రంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, కేసుల నమోదు విధానం, పెండింగ్ కేసుల స్థితి, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను ఆమె తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవల తీరు, ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార విధానాలపై కూడా డీసీపీ ఆరా తీశారు.

ప్రజలకు మరింత మెరుగైన పోలీసింగ్ అందించేందుకు అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో





మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించినట్లు సమాచారం. ఈ తనిఖీ సందర్భంగా ఎల్కతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పులి రమేష్ మాట్లాడుతూ, డీసీపీ ధారా కవిత స్టేషన్‌లోని అన్ని విభాగాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారని తెలిపారు. పోలీస్ శాఖ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# మాదిగ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం

**జనసముద్రం న్యూస్,అమడగురు,03/06/2026**

మాదిగ ఉద్యోగుల సమైక్య ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గారిని కలిసి ఎస్సీలు, ముఖ్యంగా మాదిగ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు.

వినతిపత్రంలో ఎస్సీ ఉద్యోగుల ఉన్నత విద్యకు సంబంధించిన జీవో 342లో ఉన్న లోపాలను సవరించి ఉద్యోగి జీవితకాలంలో ఒకసారి వేతనంతో కూడిన విద్యా సెలవు కల్పించాలని, ఎలాంటి ఉన్నత విద్యా కోర్సు అభ్యసించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు.

అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని ఎస్సీ కాలనీలకు మాత్రమే పరిమితం చేయకుండా, ఎస్సీ ధృవీకరణ పత్రం కలిగిన ప్రతి కుటుంబానికి వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు.

సత్యసాయి జిల్లాలో జాంబవ భవన్ నిర్మాణానికి రెండు ఎకరాల స్థలం, ఐదు కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని, ప్రతి నియోజకవర్గంలో జాంబవ భవనాల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని కోరారు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను జిల్లా యూనిట్‌గా త్వరితగతిన అమలు చేయాలని, అత్యంత వెనుకబడిన మాదిగ కుటుంబాలకు రెండు ఎకరాల



సాగుభూమి కొనుగోలు చేసి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి నియోజకవర్గంలో మాదిగ ఉద్యోగులకు గృహనిర్మాణ స్థలాలు కేటాయించాలని, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌కు ప్రభుత్వ గుర్తింపు కల్పించాలని కోరారు.

ఎస్సీ ఉద్యోగులపై చిన్న చిన్న పరిపాలనా తప్పిదాలకు సస్పెన్షన్ వంటి కఠిన చర్యలు తీసుకోకుండా రక్షణ కల్పించాలని, మాదిగ నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల కోచింగ్ మరియు ప్రిపరేషన్ ఖర్చులను ప్రభుత్వమే భరించే ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఈ సమస్యలన్నింటినీ ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మాదిగ ఉద్యోగుల సమైక్య ప్రతినిధులు ఎస్సీ కమిషన్ చైర్మన్ గారిని కోరారు.

# ప్రభుత్వ గోడౌన్ల పై నేతల కన్ను

**- నిర్మాణంలో వున్న గోడ తొలగింపు**
**- మునగ పరిశ్రమకు విద్యుత్ ఇవ్వకుండ నిలుపుదల**



**జనసముద్రం వీరబల్లి జూన్ 3**

ప్రభుత్వ స్థలం లో నిర్మాణం చేపట్టిన గోడౌన్ ల స్థలాలు తమదంటు కొందరు తెదేపా నేతలు అభివృద్ధికి నిరోధకులుగా మారుతున్నారు. ప్రభుత్వ స్థలమని ధ్రువపరచి గత మూడేళ్ల క్రితం వెలుగు ఆధ్వర్యంలో ఒక గోడౌన్, సహకార సంఘానికి సంబందించి రెండు గోడౌన్లు కాంట్రాక్టు పద్దతిలో నిర్మాణం చేపట్టారు. వెలుగు గోడౌన్ లో మాత్రం కార్యకలాపాలు మునగ పరిశ్రమ ఏర్పాటుకు అధికారులు సామాగ్రి దించడం జరిగింది. దానికోసం విద్యుత్ సరఫరా కోసం అధికారులు వెళ్లగా ఆ గోడౌన్ స్థలం తమదంటు కొందరి నేతల అండ దండలతో అడ్డుకున్నారు. అధికారులు ఏమి చేయలేక, నాయకుల ఒత్తిళ్లతో ఎట్టకేలకు విద్యుత్ సరఫరా ఇవ్వకుండా నిలిపివేశారు. ఇంత తంతు జరుగుతున్న అధికారులు చూసి చూడనట్లు ఉండడంతో మునగ పరిశ్రమ ముందుకు సాగే అవకాశాలు కనిపించలేదు. దాంతో పాటు ప్రక్కనే గోడౌన్ కట్టిన స్థలం కూడ తమదంటు అడ్డుకోని కొద్దిమేర గోడను తొలగించారు. గత మూడేళ్ళ క్రితం స్వయానా అప్పటి కలెక్టర్ వారి వద్ద ఉన్న డాకుమెంట్స్ చూసి ఇవి మీకు చెల్లదని, ప్రభుత్వ స్థలమని రెవిన్యూ అధికారులకు సూచించారు. ఇందులో బయటి వ్యక్తులకు ఎటువంటి నిర్మాణలకు అనుమతులు ఇవ్వవద్దని కేవలం ప్రభుత్వ అవసరాలకు మాత్రమే వినియోగించు కోవాలని తెలియచేసారు.

ఈ తతంగం చూసి ప్రభుత్వ నిర్మాణం చేపట్టిన భవనాలకుదిక్కులేకుండా వ్యవహరిస్తుంటే సామాన్యులకు ఏమేరలో అధికారులు న్యాయం చేస్తారని మండలంలో చర్చనీయమషంగా మారింది.

# ఎస్ ఐ ఆర్ అవగాహన కార్యక్రమం





**కుక్కునూరు ది 3 జూన్ 2026**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ**

మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు ఎస్ ఐ ఆర్ గురించి అన్ని పార్టీల బిఎల్ఏ లకు అవగాహన నిమిత్తం తాసిల్దార్ గారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ గురించి సమగ్రంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో చర్చించి పోలింగ్ కేంద్రాల్లో ఉండే సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. పార్టీల నాయకులకు కూడా కుకునూరు మండలంలో గల పోలింగ్ బూతుల్లో సమస్యలను ఓటర్ల నమోదు ప్రక్రియలో ఉన్న ఇబ్బందులు గురించి తాసిల్దారు గారికి తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమం లో కుక్కునూరు మండలం లోని అన్ని పార్టీల నాయకులు, బి ఎల్ ఏ లు, బి ఎల్ ఓ లు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మోడల్ ఘాట్‌గా ‘ముని కూడలి‘






**తూర్పుగోదావరి/ సీతానగరం/**
**జూన్ 03/ జనసముద్రం న్యూస్ :**

పౌరాణిక, చారిత్రక విశిష్టత కలిగిన ముని కూడలి ఘాట్‌ను ‘మోడల్ ఘాట్‘గా తీర్చిదిద్దుతామని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బుధవారం ఆయన సీతానగరం మండలంలోని దేవాన్స్ పుష్కర్ ఘాట్‌ను పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 32 మీటర్ల పొడవున్న ముని కూడలి ఘాట్‌ను 54 మీటర్లకు విస్తరించనున్నారు. పనులు పూర్తయిన తర్వాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇక్కడికి తీసుకొనివచ్చి ప్రారంభోత్సవం చేయిస్తానని అన్నారు. గోదావరి నది పుట్టినప్పటి నుండి సీతానగరం మండలంలో ప్రవహించే 18 కిలోమీటర్ల మేర ఎక్కడా కాలుష్యం లేదు. ఈ మండలంలోని 15 ఘాట్లలో ఎక్కడ స్నానం చేసినా భక్తులకు పుణ్యం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. మండలంలో ఇప్పటికే ఉన్న 13 ఘాట్లతో పాటు కొత్తగా మరో రెండు ఘాట్లను నిర్మిస్తున్నారు. పుష్కరాల కోసం ఖాళీ స్థలాల్లో టెంట్ హౌస్‌లు ఏర్పాటు చేయనున్నట్లు,త్రేతాయుగంలోసీతాదేవిస్నానమాచరించిన ప్రాంతం కావడం వల్లే దీనికి ‘సీతానగరం‘ అని, మునులు తపస్సు చేసిన స్థలం కావడం వల్ల ‘ముని కూడలి‘ అని పేరొచ్చిందని ఆయన వివరించారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పుష్కరాలను అత్యంత అద్భుతంగా నిర్వహించేందుకు కసరత్తు చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అంకం శ్రీనివాస్, ఎంపీడీవో భారతి, డిప్యూటీ ఎంపీడీవోలు కెవివివిఎస్ మూర్తి, ఎంవి రెడ్డి, ఏవో సుబ్రహ్మణ్యం, ఈవో పాటి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో ఘనంగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్.



**విజయవాడ సెంట్రల్:జూన్ 03**
**జన సముద్రం న్యూస్ ప్రతినిధి సురేష్**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన తాజా చిత్రానికి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ వేడుకలు విజయవాడలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ‘మా ఆర్ట్స్ విజయవాడ‘ మా మిత్ర మండలీ వారు నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆర్గనైజ్ చేశారు. ఈ భారీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమీనేని ఉదయ భాను, బోండా ఉమామహేశ్వరరావు బోండా సిద్దార్థ, మరియు అడబలా కృష్ణజీ తదితరులు హాజరై అభిమానులను ఉత్సాహపరిచారు.

ఈ సినిమా వేడుకను అభిమానులు వీక్షించేందుకు గాంధీనగర్ లోని రాజ్ యువరాజ్ థియేటర్ ముందు ముట్టమొదటిసారిగా 40 అడుగుల భారీ ఎల్.ఈ.డి స్క్రీన్‌ను ఏర్పాటు చేయడం విశేషం. మా ఆర్ట్స్ విజయవాడ పర్యవేక్షణలో నిర్వాహకులు చింతల రామారావు (బాబీ), చింతల రవికుమార్ (చంటి) మరియు అడబలా కృష్ణజీ ఈ భారీ ఏర్పాట్లను దగ్గరుండి సమీక్షించారు.

రామ్ చరణ్ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఘన విజయం సాధించాలని విచ్చేసిన అతిథులు, మా మిత్ర మండలి నిర్వాహకులు ఆకాంక్షించారు. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా నగర ప్రజలు, మెగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram